# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 27, అక్టోబర్ 2023 16 పేజీలు


## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు



16లో...

## బిజెపిలో నిరసన

# సెగలు

2 లో..

- టిక్కెట్లకై అనేక మంది ఆశావాహులు
- మూడు నియోజకవర్గాలలో ముగ్గురికి మొదటి దఫాలోనే కేటాయింపు
- తమను సంప్రదించలేదని ఆశావాహుల నిరసన
- గ్రూపు విభేదాలతో పార్టీకి తీవ్రనష్టం
- సమన్వయం చేయడంలో బిజెపి అధిష్టానం విఫలం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సీనియర్ నాయకులను సంప్రదించకుండా బిజెపి అధిష్టానం టిక్కెట్లు కేటాయించడంపై ఆశావాహులు, సీనియర్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అధిష్టానం ఇప్పటికీ మూడు నియోజక వర్గాలలో అభ్యర్థులను నియమించడం జరిగింది.

## సమావేశాలు, సభలను వీడియో రికార్డింగ్ చేయించాలి



జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి

2 లో..

**కరీంనగర్, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు ప్రకటన జారీ అయిన దృష్ట్యా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలను ఎస్ఎస్‌టీ బృందాలు వీడియో రికార్డింగ్ చేయించాలని జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి తెలిపారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గం ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టు, రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి పరిశీలించారు.

## అంతర్‌జిల్లా చెక్‌పోస్టు వద్ద 24గంటలు

# అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2 లో..



## దళితుల అభ్యున్నతికి

# దళిత బంధు పథకం

- 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ
- కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో అభివృద్ధి శూన్యం
- మరొకసారి ఆశీర్వదించండి -మరింత అభివృద్ధి చేస్తా
- ప్రజా ఆశీర్వాదయాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** దళితుల అభ్యున్నతికై దళిత బంధు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టారని, ఈ పథకం ద్వారా 40 వేల మంది దళితులు లబ్ధిపొందారని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

16లో...



# బిజెపిలో నిరసన సెగలు

మొదటి పేజి తురువాయి..

కాగా జగిత్యాల జిల్లాలో మూడు జగిత్యాల, ధర్మపురి, కొరుట్ల అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికి బిజెపి మూడు నియోజక వర్గాలలో అభ్యర్థులను నియమించినది. కాగా బిఆర్ఎస్ మాత్రం గత 2 నెలల క్రితమే క్రితమే మూడు నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించినది. జగిత్యాల నియోజక వర్గ అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, ధర్మపరి నియోజక అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, కొరుట్ల నియోజక వర్గా అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే విద్యసాగర్ రావు తనయుడు వైద్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ లను అభ్యర్థులుగా సిఎం కేసిఆర్ ప్రకటించాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా జగిత్యాల నియోజక వర్గా అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థిగా వడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ప్రకటించినారు. కాగా కోరుట్ల నియోజక వర్గ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగ రావు లేదా మరోకర అనేది కొంత సందిగ్ధత పరిస్థితి నెలకోన్నది. కాగా ఎన్నికల నోటిపికేషన్ రాగానే మొదటి జాబితాలోనే జగిత్యాల బిజెపి అభ్యర్థిగా బోగ శ్రావణి, కొరుట్ల బిజెపి అభ్యర్థిగా ధర్మపురి అరవింద్, ధర్మపురి అభ్యర్థిగా ఎస్ కుమార్‌ను బిజెపి అధిష్టానం మొదటి ధపాలోనే పేర్లు ప్రకటించింది. కాగా వీరి పేర్లు ప్రకటించే టప్పుడు ఆశావాహులను సంప్రదించడం, సమన్వయం చేయడంలో బిజెపి అధిష్టానం విపలం అయిందని పలువురు విమర్శిస్తున్నారు. కాగా జగిత్యాల నియోజక వర్గంలో బిజెపి టికెట్‌కై ఐదుగురు పోటి పడ్డారు. ముదుగంటి రవిందర్ రెడ్డి, వైద్యులు ఎడమల శైలేందర్ రెడ్డి, బోగ శ్రావణి, పన్నాల తిరుపతి రెడ్డి, పడాల తిరుపతి లు టికెట్ కావాలని అనేక ప్రయత్నాలు చేశారు. కాగా అధిష్టానం టికెట్ కేటాయించే టప్పుడు వీరి నలుగురిని సంప్రదించకుండానే బొగ శ్రావణికి టికెట్ కేటాయించడం పై వీరు బిజెపి అధిష్టానం పై ఆగ్రహంతో ఉన్నారు. ఇందులో భాగంగానే ముదుగంటి రవిందర్ రెడ్డి బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అధిష్టానం నాకు టికెట్ కేటాయించక పోవడంలో కారణం ఏమిటి నాకు లేనిది ఎమిటి వాళ్లకు ఉన్నది ఏమిటి అని ప్రశ్నించినాడు. అంతేకాకుండా అధిష్టానం టికెట్ కేటాయించేటప్పుడు మమ్మల్ని ఏమాత్రం సంప్రదించకుండా టికెట్ కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అంతే కాకుండా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రావణి జిల్లా పదవులలో ఉన్న వారిని, రాష్ట్ర పదవులలో ఉన్నవారిని, బిజెపి సీనియర్ నాయకులను ఇప్పటికి మద్దతు తెలుపాలని సంప్రదించలేదని మేము ఎలా మద్దతు తెలుపుతామని కరాకండిగా చెపుతున్నారు.

**నేడు కొరుట్ల నియోజకవర్గం బంద్...** కొరుట్ల నియోజకవర్గంలో పద్మశాలిలకు బిజెపి టికెట్ కేటాయిస్తామని కేటాయించకా ఎంపి ధర్మపురి అరవిందర్‌కు కేటాయించడంపై కొరుట్ల నియోజక వర్గ పద్మశాలీలు శుక్రవారం కోరుట్ల నియోజక వర్గాన్ని బంద్‌కు పిలుపు ఇచ్చినారు. ఈ ఎన్నికలలో బిజెపికి మా మద్దతు ఉండదని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు రాపెల్లి సురేష్ తదితరులు కొరుట్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తీర్మాణం చేసుకున్నారు. ఈ బంద్‌లో వ్యాపార, వాణిజ్య సముదాయాలు స్వచ్చందంగా బందుకు సహకరించాలని పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతే కాకుండా కొరుట్ల నియోజక వర్గంలో బిజెపి పట్టు ఎక్కవగానే ఉన్నది పద్మశాలి కులస్తులకు టికెట్ కేటాయించలేదని బందుకు పిలుపు ఇవ్వడం, బిజెపికి మద్దకు ఇస్తారో లేదో తిలియని పిరిస్థితి నెలకొంది. మొదటి నుండి అనియోజకవర్గంలో బిజెపి టికెట్‌కై అశావాహలు ఎక్కువగానే ఉన్నారు. మొదటి నుండి డాక్టర్ జెన్ వెంకట్, సాంబారి ప్రభాకర్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉంటు టికెట్ అశిస్తున్నారు. కాగా కొన్ని నెలల క్రితం సురభి భూంరావు తనయుడు సురభి నవీన్ అట్టాసంగా కొరుట్లలో సంవత్సరం క్రితం బిజెపి పార్టీలో జయిన్ అయి నియోజక వర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నాడు. అలాగే అకుల లింగారెడ్డి, వైద్యులు చిట్నేని రఘు బిజెపిలో చేరి అశావాహుల జాబితాలో ఉండి టికెట్ అశిస్తున్నారు. కాగా కోరుట్ల నియోజక వర్గంలో బిజెపికి ఎక్కువ పట్టు ఉండగా అవకాశాలు ఎక్కువగానే ఉండి టికేట్ అశించారు. కాని కొరుట్ల నియోజక వర్గం నుండి నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ కు టికెట్ కేటాయించారు. దీంతో టికెట్ అశించిన అశావాహులు కంగు తిన్నారు. ఇందులో ఎందరు బిజెపికి మద్దతు తెలుపుతారో తెలియని పరిస్థితి నెలకోంది. కాగా దీంతో బిజెపి కార్యకర్తలలో ఉత్సహం మోదలుకాగా , నాయకులలో సందిగ్దత మొదలై ,కొరుట్ల నియోజకవర్గం బంద్ కు పిలుపు ఇవ్వడం తదితర సమస్యలతో ఉండగా ఎరకంగా ఈ సమస్యలు పరిష్కరం అవుతాయో వేచి చూడాల్సిందే.

**ధర్మపురి నియోజకర్గం...** ధర్మపురి నియోజక వర్గంలో బిజెపికి మంచి స్థానం ఉన్నప్పటికి నాయకత్వం లోపంతో కార్యకర్తలు, ఓటర్లు ఎమి చేయాలో తెలియడంలేదు. కాగా ఈ నియోజక వర్గంలో గతంలో కన్నం అంజయ్య పోటి చేసి ఓడిపోగా ఈసారి తను బిజెపిపై కొంత గుర్రుగా ఉన్నట్లు సమాచారం. అలాగే టికెట్‌కై అశావాహులు గడ్డం వివేక్, ఎస్ కుమార్, ఓరుగంటి చంద్రశేఖర్ లు టికెట్ అశించగా ఎస్ కుమార్ కు అదిష్టానం టికెట్ కేటాయించింది.కాగా ధర్మపురి నియోజక వర్గాంలో బిజెపి లో నాయకుల మద్య సమన్వయ లోపంతో కొంత మేరకు పార్టీ వెనుకంజలో పడిందని పలువురు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ నియోజకవర్గ బిజెపి టికెట్ ఎస్ కుమార్‌కు అదిష్టానం కేటాయించగా కొందరు అశావాహులు నిరుత్సహంగా ఉన్నట్లు సమాచారం. కాగా కొందరు కార్యకర్తలు సమన్వయ లోపంతో సందిగ్దంలో ఉన్నారు. జగిత్యాల జిల్లాలో మూడు నియోజక వార్గలకు జగిత్యాల బోగ శ్రావణి, కోరుట్ల ఎంపి ధర్మపురి అరవింద్, ధర్మపురి ఎస్ కుమార్ లకు టికెట్ కేటాయించగా అధిష్టానం ముందుగా ఈ మూడు నియోజక వర్గాల అశావాహులను, సీనియర్ నాయకులను సంప్రదించి, హైద్రాబాద్ పిలిపించుకోని సమన్వయం చేసి ముజ్జగించి ముందు ముందు మీకు మంచి భవిష్యత్ ఉంటది ఎవరి టికెట్ వచ్చిన కలిసి పని చేయాలి అని బిజెపి అదిష్టానం జాతీయ, రాష్ట్ర నాయకులు హమీలు ఇస్తే అశావాహులు, సీనియర్ నాయకులు అభ్యర్థులకు మద్దతు తెలిపే అవకాశాలు ఎక్కువగా ఉండేవి కాని అదిష్టానం ఈ పని చేయక పోవడంతో జగిత్యాల జిల్లాలోని బిజెపి టికెట్ అశించిన అశావాహులు, సీనియుర్లు చాల గుర్రుగా ఉన్నారు. బిజెపి అదిష్టానం పత్యేక చోరవ తిసుకోని, టికెట్లు ఆశించిన ఆశావాహులను,సీనియర్ నాయకులను,బుజ్జగించి సమన్వయ కుదిర్చి అధిష్టానం మీకు అండగా ఉంటుందని హామీ ఇస్తే తప్పా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతు ఇచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.

# అంతర్‌జిల్లా చెక్‌పోస్టువద్ద 24గంటలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

**మంథని - ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు అంతర్‌జిల్లా చెక్‌పోస్టువద్ద అధికారులు 24గంటల పాటు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిబంధనల మేరకు విధులు నిర వ్రహించాలని విధుల్లో ఏలాంటి నిర్లక్ష్యం వహించరాదని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులో ఉన్న అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కమీషన్ సూచించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. జప్తు చేసిన నగదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత వ్యకు _లకు రశీదుతప్పని సరిగా ఇవ్వాలన్నారు. చెక్‌పోస్టువద్ద సిసి కెమెరాలు 24గంటలు పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి షిప్టుల ప్రకారం అధికారులు విధులు నిర్వహించాలన్నారు. పోలీసు అదికారులు స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలలు సమన్వయం తో చెక్‌పోస్టు వద్ద పకడ్బంధీగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి వాహానాన్ని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పకడ్బంధీగా రికార్డుల నిరా వ్రహణ ఉండాలన్నారు.కలెక్టర్ వెంట మంథని రిటర్నింగ్ అధికారి హనుమనాయక్,తాహసీల్దార్ రాజయ్యతో పాటు పోలీసు అధికారులు ఉన్నారు.

# ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తితో వ్యక్తిగత అనుబంధం

**సమస్యలన్నీ తెలుసు-ప్రతి సమస్య పరిష్కరిస్తా**

**మరోసారి అవకాశం ఇవ్వండి,జగిత్యాలను సర్వతో ముఖాభివృద్ధి చేస్తా**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇక్కడే పుట్టా ఇక్కడే పెరిగా ప్రతి ఇంటి ప్రతి వ్యక్తితో ప్రత్యేక అనుబంధం ఉంది.సమస్యలేంటో తెలుసు ప్రతి సమస్యను పరిష్కరిస్తా మరోసారి అవకాశం ఇవ్వండి జగిత్యాలను సర్వతో ముఖాభివృద్ధి చేస్తానని 35,36 వార్డు ప్రజలను ఉద్దేశించి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 35,36 వార్డులో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ గురువారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు వార్డుల పరిధిలో ఉన్నపాత బస్టాండ్,మార్కెట్,అంగడి గద్దెలు వంటి ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజిలను నిర్మించామని,సిఎం కెసిఆర్ ఆశీర్వాదంతో జిల్లా కేంద్రానికి కరీంనగర్ కంటే ముందుగానే మెడికల్ కాలేజి మంజూరు అయిందని,దీంతో పాత బస్టాండ్‌లోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగై చాలా అభివృద్ధి జరిగిందన్నారు.అభివృద్ధి పనులను సైతం వేగవంతం చేసామన్నారు.వార్డు పరిధిలోని సరిగమ వీధిలో డ్రైనేజి సమస్యగా నా చిన్ననాటి నుండి చూస్తున్నానని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత డ్రైనేజి సమస్యను తీర్చి నూతనంగా రోడ్డున శాతం నిర్మించామన్నారు.ఇంటింటి ప్రచార నిర్వహిస్తుండగా ఇటీవల ఇండ్లు 19 లబ్దిదారును సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రయత్నం లోనే ఎంతో



అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే జగిత్యాల పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజితోపాటు రోడ్లను అభివృద్ధి చేస్తానన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో కరీంనగర్ నిజామాబాద్ జిల్లాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు పూర్తయ్యాయని,జగిత్యాల జిల్లాను సర్వతో ముఖాభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ చైర్మన్ దేశాయ్, కౌన్సిలర్ జ్యోతిలక్ష్మణ్,35వార్డు ఇంచార్జీ బొలుసాని పద్మశ్రీనివాస్, కౌన్సిలర్‌లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**సమావేశాలు, సభలను**

# వీడియో రికార్డింగ్ చేయించాలి





మొదటి పేజి తురువాయి..

మొదటగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకున్నారు. ఇప్పటికే మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి కావడంతో సంబంధిత నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎం, కంట్రోల్ యూనిట్, వివిపాట్‌లను తరలించడం జరిగిందని పేర్కొన్నారు. స్ట్రాగ్ రూమ్‌ల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్న అనంతరం పోలింగ్ కొరకు సామాగ్రిని తరలించడంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లను సమీక్షించుకోవాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. అనంతరం చెక్‌పోస్టు చేరుకుని సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. వాహనాల తనిఖీని పకడ్బందీగా నిర్వహించాలని, తనిఖీ చేసే ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలు, సమయం తదితర వివరాలను రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. తనిఖీలలో పట్టుబడే వాటి వివరాలు వెంటనే సంబంధిత బృందాలకు, రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది అందరూ హాజరయేటట్లు అధికారులు ఆకస్మిక తనిఖీలను నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్వో కార్యాలయానికి చేరుకుని హుజురాబాద్ ఉప ఎన్నికలలో వచ్చిన నామినేషన్, నామినేషన్‌ల పరిశీలన ఏర్పాటు ఏసిన బృ:దాలు వినియోగించిన సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్‌లను స్వీకరించేటప్పుడు ఖచ్చితంగా సమయాన్ని నమోదు చేయాలని, ఉదయం 11 గంటలకు ముందు మధ్యాహ్నం 3 గంటల తరువాత వచ్చే నామినేషన్‌లను స్వీకరించరాదని, ఆర్వో కార్యాలయంలో నామినేషన్ వేయడానికి వచ్చే వారి కొరకు వెయింటింగ్ హాల్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా కార్యాలయంలోని వ్యయ పరిశీలన ఇతర బృందాలకు సంబంధించి బ్యానర్‌లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి రాజు, డీఎస్పీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపిలో భారీ చేరికలు

*బీబీనగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త*

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు గురువారం గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో జాగృతి రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచు నర్సిరెడ్డి, ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గూడూరు జైపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, విద్యా సంస్థల అధిపతి రాజశేఖర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, తుపాకి రాజు, బాషబోయిన భాస్కర్, విజయ్, ప్రవీణ్, తుపాకి జహాంగీర్, మహేష్, బాషబోయిన ప్రకాష్, ప్రసన్న, కృష్ణారెడ్డి, బోయపల్లి రామకృష్ణారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి తదితరులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, గూడూరు శక్తి కేంద్ర ఇంచార్జీ బోయపల్లి గోపాల్‌రెడ్డి, ముష్కె సత్యనారాయణరెడ్డి, బంద్రాల అశోక్, గూడూరు బాల్‌రెడ్డి తదితరులున్నారు.

# సింగరేణి కార్మికులను కంటికి రెప్పలా బిఆర్ఎస్ కాపాడుతుంది

**- సింగరేణి సంస్థ మనుగడ సిఎం కెసిఆర్‌తోనే సాధ్యం**
**- 2వ గనిలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులను బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కంటికి రెప్పలా కాపాడుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బాయి బాట కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం నాడు 2వ నెంబర్ బొగ్గు గనిపై జరిగిన సమావేశంలో పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగాలను పోగొట్టి కార్మికులను కష్టాల పాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, కార్మికన్నలను కంటికి రెప్పలాగా కాపాడుతుంది సిఎం కెసిఆర్ అని ఎమ్మెల్యే చందర్ అన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఆప్యాయంగా పలకించారు. సిఎం కెసిఆర్ కార్మికుల సంక్షేమం కోసం చేసిన పనులను వివరించారు. గత ప్రభుత్వ హయాంలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను, కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించింది తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న బిఆర్ఎస్‌ప్రభుత్వం ఉంటేనే సింగరేణి గనులకు, కార్మికులకు మనగడ సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం వారసత్వ ఉద్యోగాలను రద్దు చేస్తే, తమ పిల్లల భవిష్యత్ ఏమిటని కార్మిక వర్గం అంతా ఆందోళన చెందిందని, 2001వ సంవత్సరం ఉద్యమ ప్రారంభ సమయంలో ఇక్కడ జరిగిన సింగరేణి సింహ గర్జన సభలో తెలంగాణ రాష్ట్రం తప్పకుండా సిద్ధిస్తుందని, వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరిస్తానని బహిరంగ సభ వేదికగా ప్రకటించిన సిఎం కెసిఆర్ కారుణ్య నియామకాల పేరుతో హక్కును పునరుద్ధరించడంతో నేడు దాదాపు సుమారు 20వేల మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు దక్కాయని అన్నారు. సకల జనుల సమ్మెలో కార్మికుల వేతనాలతో కోత విధించవద్దని తాను అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. కార్మికుల పోరాట స్ఫూర్తిని అర్థం చేసుకున్న సిఎం కెసిఆర్ కరోనా కాలపు వేతనంతోపాటుగా తెలంగాణ ఇంక్రిమెంట్‌ను కూడా మంజూరు చేశారని అన్నారు. నాడుకార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటే యూనియన్ నాయకులు సిఎం అపాయింట్మెంట్ కోసం నెలల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ నేడు టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సమస్యలు వెంటనే పరిష్కారం అవుతున్నాయని అన్నారు. సింగరేణి కార్మికులు దేశ సరిహద్దుల్లో కాపాలాకాసే సైనికులతో సమానమని, వారికి ఐటి నుంచి మినహాయింపు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మాణం చేసినా పార్లమెంట్‌లో ఆమోదించలేదని అన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే కేంద్రం మెడలు వంచైనా కార్మికుల ఐటి రద్దుకు కృషి చేస్తామని అన్నారు. సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే, కార్మిక హక్కులు సాధించబడాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి మరోమారు అధికారంలోకి తీసుకు రావాలని, బంగారు తెలంగాణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు నూనె కొంరయ్య, గండ్ర దామోదర్ రావు, మాదాసు రామ్మూర్తి, వైస్ఎంపిపి ఎర్రం స్వామి, నాయకులు జాహిద్ పాషా, శేషగిరి, మండల రమేష్ తదితరులున్నారు.

# సింగరేణి కార్మికులకు కోల్ ఇండియాలో లేని సౌకర్యాలు వర్తిస్తున్నాయి

**- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న సింగరేణి కాలరీస్ సంస్థలో కోల్ ఇండియాలో లేని విధంగా అనేక సౌకర్యాలు వర్తింపజేస్తున్నామని సింగరేణి గుర్తింపు పొందిన కార్మిక సంఘం టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం) వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. గోదావరిఖనిలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశంలో సుమారు 80శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి, అంతర్జాతీయంగా అతి పెద్ద సంస్థ అయిన కోల్ ఇండియా పరిధిలోని కార్మికులకు లేని అనేక సౌకర్యాలు సింగరేణి సంస్థలో కార్మికులు అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థలో జాతీయ కార్మిక సంఘాలు రద్దు చేసిన వారసత్వ ఉద్యోగాలను ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరవాత టిబిజికెఎస్ నాయకత్వంలో తిరిగి సాధించి ఘనత సింగరేణి కార్మికులకు దక్కుతుందని కెంగర్ల మల్లయ్య పేర్కొన్నారు. అలాగే సింగరేణి సంస్థలోని నూతన బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాలని, కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా వేలం పాటలు ప్రకటిస్తే టిబిజికెఎస్ నాయకత్వంలో కార్మికులు రాజీలేని పోరాటాలు చేసి, ప్రైవేటీకరణను అడ్డుకుంటుందని ఆయన తెలిపారు. అలాగే కార్మికులకు ఇటీవల కాలంలో లాభాల వాటా కూడా అధికంగా పెంచి కార్మికులకు ఆర్థిక ప్రయోజనం పొందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక లాభాలు పలు విధాల ప్రయోజనాలు కల్పిస్తుందని ఆయన ఉదహరించారు. సింగరేణి సంస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని విధాలా ఆదుకుంటూ కార్మికుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని ఆయనసిఎంను ప్రశంసించారు. సింగరేణి కార్మికులకు కూడా ఈ సారి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించి, కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రి చేయాలని నిర్ణయించుకున్నారని మల్లయ్య అన్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో నూనె కొమురయ్య, మాదాసురామ్మూర్తి, మండ రమేష్, మూల విజయారెడ్డి, శేషగిరి, పి.రవి శంకర్ తదితరులున్నారు.

# పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**అమరవీరుల వారోత్సవాల సందర్భంగా**
**పోలీస్ కళా బృందం ప్రదర్శన**

రామగిరి-ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట ఎక్స్ రోడ్ లో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రజలకు తెలియజేసే విధంగా పాటల ద్వారా,మాటల ద్వారా వివరించారు.అదేవిధంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని,మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు,భద్రత యాప్ లు,సైబర్ క్రైమ్,డయల్ 1930,డయల్ 100 ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు నాతరి శ్రీనివాస్,ఇనుముల సమ్మయ్య,దాసరి సదానందం,దంతెనపల్లి సంపత్, జెరుపుల రవిందర్,దేవ సత్యనారాయణ,దాసరి అమర్‌నాథ్,కట్ల భద్రయ్య,ఏఎస్సై వినోద్ కుమార్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ముస్తాబాద్, ప్రభాతవార్త.



బదనకల్ గ్రామానికి చెందిన చింతల యాదగిరి వయసు 38 సంవత్సరాలు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ శేఖర్ తెలిపారు. తను సాగి చేసిన మొక్క జొన్న పంట కోతులు నాశనం చేశాయని, ఆ విషయంలో తన ఇంట్లో గొడవ కాగా, పంట నాశనం అయి ఇప్పుడు అప్పులు ఎలా కట్టాలని మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి చనిపోయాడని మృతుని తండ్రి చింతల సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ శేఖర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# పాముకాటుతో రైతు మృతి

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్(నిమ్మపల్లి) గ్రామానికి చెందిన చొప్పరి నరసింగం బుధవారం రోజున సాయంత్రం ఐదు గంటల సమయంలో తన ఇంటి వద్ద ఎరువుల బస్తాలు తీస్తుండగా ప్రమా దవశాత్తు కుడికాలికి విష పు పాము కాటు వేయగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్స చేయించుచుండగా సాయంత్రం 7:40 గంటలకు చనిపోయాడని డాక్టర్లు ధ్రువీకరించినట్లు మృతుడి భార్య చొప్పరి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**-శోక సంద్రంలో కుటుంబ సభ్యులు**

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాపూర్ బ్రిడ్జి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు,బైక్ ఢీకొని బేగంపేట ఎక్స్ రోడ్,రత్నాపూర్ గ్రామానికి చెందిన కట్కూరి సాయితేజ(20) మృతిచెందాడు.వివరాల్లోకి వెళ్తే సాయితేజ ప్రస్తుతం టెంట్‌హౌజ్,డెకరేషన్ లో టెంపరరీగా పనిచేస్తున్నాడు.అయితే సెంట నరీకాలని నుండి తన పల్సర్ బైక్ పై బేగం పేట ఎక్స్ రోడ్ కు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో సాయితేజకు తీవ్ర గాయాల య్యాయి.స్థానికులు చికిత్స నిమిత్తం సెంటినరీకాలనిలోని డిస్పెన్సరీకి తరలించారు.ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు.సాయితేజ మృతి తో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.ఎంతో కలివిడిగా ఉంటూ డెకరేషన్,టెంట్‌హౌజ్ పనులు నిర్వహిస్తూ అందరి కండ్ల ముందు తిరుగుతూ ఉండే సాయితేజ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామస్తులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ద్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి ప్రసాద్ తెలిపారు.

# నేడు బండపల్లిలో గడప గడపకు కాంగ్రెస్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా 6 గ్యారెంటీల కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ హాజరవుతున్నారని, మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# నియోజకవర్గ ప్రజలపై నమ్మకం ఉంది

**తుల ఉమ**

**తుల ఉమ ప్యాకేజీకి అమ్ముడుపోదు**

కథలాపూర్, ప్రభాతవార్త



బీఏపీ ప్రభుత్వం బీసీ బిడ్డకే ప్రాధాన్యత ఇస్తుందని, తుల ఉమ ప్యాకేజీకి అమ్ముడుపోదని బీజేపీ రాష్ట్ర నాయకురాలు తుల ఉమ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీద కుటుంబం నుండి వచ్చిన బీసీ బిడ్డగా గుర్తింపు తెచ్చుకున్నానని, ఒక బీసీ ఉద్యమరాలు ఎన్నో ఏళ్ల నుండి రాజకీయం చేస్తున్నామన్నారు. మూడు సంవత్సరాల నుండి పార్టీకి సేవలు అందించిన తుల ఉమకు టికెట్ తప్పకుండా ఇవ్వాలని అధిష్టానం కోరుకుంటుందన్నారు. వేములవాడ నుండి చెన్నమనేని కుటుంపై తనపై పగబట్టినట్టుందని, టికెట్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారనని, ఎన్నో ఏళ్ల నుండి ఈ నియోజకవర్గానికి సేవలందిస్తూ వచ్చానని, గెలిచే వారికే టికెట్ ఇస్తే పార్టీ ముందుకెళ్తుందన్నారు. మునుగోడు, హుజురాబాద్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించానని, ఆ సీట్ల గెలుపు రేసులో ముందు ఉన్నానన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు లబ్ది కొరకు ఇలా చెడు మాటలు మాట్లాడుతున్నారని, మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. నరేంద్ర మోదీ, అమిత్‌షా మహిళలకు ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారని, వారిపూ నమ్మకం ఉందని, తప్పకుండా టికెట్ వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, సర్పంచ్ కంటె నీరజ, బీజేపీ కిషన్ మోర్చా అధ్యక్షుడు కిషన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు

**జూలపల్లి,ప్రభాతవార్త :**

ఆయిల్ పామ్ పై అవగాహన,ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండలంలోని వడుకాపూర్ రైతువేదిక ఆవరణలో ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత మెలుకువలు కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా సమావేశానికి హాజరైన పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి(డిపివో) దోమ ఆదిరెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ ప్రాముఖ్యతను పంట ప్రోత్సాహకాలు గురించి మాట్లాడారు. ఆయిల్ ఫామ్ పంట కు 57 మొక్కలు సబ్సిడీ రూపంలో 20 రూపాయలకే ఒక మొక్క చొప్పున అందిస్తుందని,డ్రిప్ సదుపాయంతో 90 శాతం ఓసి,బీసీలకు,100 శాతం సబ్సిడీ ఎస్సీ,ఎస్టీలకు లభిస్తుందని అన్నారు. అంతర పంటల ప్రాముఖ్యతను వివరిస్తూ వ్యవసాయ పంటలు వరి తప్ప మిగిలిన పంటలను మూడు సంవత్సరల వరకు అంతర పంటలుగా పండించవచ్చిని అలాగే మూడు సంవత్సరాల తర్వాత మిరియాలు,కోకో,వెనిలా,తమలపాకు వంటి తీగజాతి,షెడ్డు తమల పాకు వంటి తీగజాతి,షెడ్డు అందజేసే పంటలు పండించవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా లాభదాయకంగా పంటలు పండించవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లాభదాయకంగా పండించే పంటల్లో ఆయిల్ పామ్స్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి తిరుమల



ఆయిల్ కం ఇండస్ట్రీ సీఈవో కె పాల్,ఏవో ప్రత్యూష,సీఈవో రాజయ్య, ఆర్టికల్చర్ అధికారి జ్యోతి,వివిధ గ్రామాల ఎఫ్ఈవోలు, డైరెక్టర్లు,ఏఈవోలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గొల్లపల్లి,మద్దికుంట యువకులు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి,మద్దికుంట గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్,సంపత్,పది సంపత్ రాజశేఖర్,అనిల్, శ్రీకాంత్,లక్ష్మణ్,శ్రావణ్,అఖిల్,శ్రీనివాస్,రాజ్కుమార్,అనిల్,హరీష్,లక్ష్మయ్య , దాసరి శంకర్,యాదవ సంఘం అధ్యక్షులు కనకయ్య,రాజు,వినయ్‌లతో పాటు మద్దికుంట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మొండి సయ్యద్,అమీన్ లక్ష్మీలతో పాటు పలువురు గురువారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని టిటిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి విజ్జన్న పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్‌రావు,అంతటి అన్నయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్,ఊట్ల వరప్రసాద్,సాయిరి మహేందర్,మల్లయ్య, శ్రీనివాస్,కట్కూరి సుధాకర్‌రెడ్డి,గొల్లపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు సంతోష్,సంపత్రావు,రాజు,పున్న కుమారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు ఇంటి వద్ద ఓటు వేసే అవకాశం

**జూలపల్లి,ప్రభాతవార్త :**



జూలపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు ఎన్నికలలో చేపట్టే నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈ శాసనసభ ఎన్నికల్లో ఈ సారి వయోవృద్ధులకు 40 శాతం నుంచి అంగవైకల్యం కలిగిన దివ్యాంగులతో పాటు అత్యవసర సేవల సిబ్బందికి ఇంటి వద్ద ఓటు వేసే అవకాశం ఎన్నికల కమిషనర్ కల్పించింది. బూతు లెవల్ అధికారులు ఇండ్లకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ఇష్టపడే వారికి ఫారం 12 డిని ఇవ్వాలని తెలిపారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ కు రిజర్నింగ్ అధికారి ఆమోదం తెలిపితే సంబంధిత ఓటర్ ఒక పోలింగ్ కేంద్రంగా నేరుగా ఓటు వేయడానికి వీలు ఉండదని తెలిపారు. వారికి కేటాయించిన రెండు తేదీలలో వారి ఇండ్లకు వెళ్లి ఓటు వేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అబుబాకర్,ఎంపీడీవో వేణుగోపాలరావు,ఎంపీఓ కిరణ్,ఏవో ప్రత్యూష,బిఎల్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## బ్రహ్మరథానికి మంగళహారతులతో ఘన స్వాగతం

కోరుట్ల, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం వారి కోటి హన్మాన్ చాలీసా పారాయణ ప్రచార రథయాత్ర కోరుట్లలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరగా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ వేంకటేశ్వర ఆలయం వద్ద విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు కొత్త సురేష్, సభ్యులు రేగొండ ప్రసాద్, అల్లాడి ప్రవీణ్, మంచాల జగన్, అల్లాడి మహేష్, కొత్త వాసు, ఇందూరి సత్యంలతో పాటూ వైశ్య సంఘ సభ్యులు బ్రహ్మరథం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం అశోక్ స్వామి హన్మాన్ చాలీసా ప్రాముఖ్యతను తెలిపారు.

## ఆదర్శ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో 1997-98లో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక శివసాయి గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు తమ మాటలు, పాటలు, కవితలు, కథల రూపంలో మరో సాయి తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను, పూర్వ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్య బుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు తత్వాది రాజేంద్రప్రసాద్, అక్కినపల్లి వెంకటరమణ, లక్ష్మీనరసింహ, రామకృష్ణ, వడ్లకొండ గంగాధర్, సైపొద్దీన్, శ్రీనివాస్, పోతుగంటి వెంకటేశ్వర్లు, సంజీవరాణి, భారతి, సరస్వతీతో పాటూ 25మంది ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తోట ఆంజనేయులు, బూరుగు తిరుమల్, నరేందర్ సురేష్, రఫీయొద్దీన్, ఇమ్రాన్, వెంకటేష్, నర్సయ్య, రాధ, సునీత, స్వప్నలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ టికెట్టు కోసం దరఖాస్తు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా టికెట్ కోసం తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి పార్టీ ఆఫీసులో మానుక ప్రవీణ్‌కుమార్ దరఖాస్తు చేసుకున్నారు. కోరుట్ల నియోజక వర్గంలో గత 40 సంవత్సరాల నుండి టీడీపీ పార్టీలో సేవ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజగణేష్, మహదేవ్, గంగుల, రఫీయొద్దీన్, విజయ్, శ్రీనిదవాస్, సత్యం, సాదుల్లా, చందు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేరుతుంది

### యువ ఓటర్లు కాంగ్రెస్‌లో చేరిక
### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన 40 మంది యువ ఓటర్లు గురువారం స్థానిక ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి యువకులకు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.యువ ఓటర్లు కాంగ్రెస్‌లో చేరడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి,తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష,విద్యార్థులు,నిరుద్యోగులు,ఉద్యోగుల ఆకాంక్ష కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్న యువ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు.అన్నివర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో సాధ్యమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి.రాబోయే ఎన్నికల్లో విజయం ఖాయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జున్ను రాజేంధర్, సతీష్,సురేష్,వేణు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు రైతు వ్యతిరేకులు..అభివృద్ధి నిరోధకులు

### రైతుబంధు ఆపమనడం వారి అనైతికత్వానికి నిదర్శనం
### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతుబంధును ఆపమని ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేశాడని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని మోతె రోడ్డులో గల బిఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్ణాటకలో 5 గంటలు కూడా కరెంటు ఇవ్వలేక చేతులెత్తేసింద్రని,కర్ణాటక రైతులు కాంగ్రెస్‌పై తిరగబడుతున్నారని అన్నారు.కెసిఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమాగా మారనుందని,నాడు పంట పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారుల వద్దకు క్యూలు నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధుతో సగర్వంగా పంటలు సాగు చేస్తున్నారన్నారు.దేశానికి భూగర్భ జలాలు అవసరం అని గుర్తించిన సిఎంకెసిఆర్ మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చారు.కాంగ్రెస్ హాయంలో చెరువులో తట్టడు మట్టి తీసిన పాపాన పోలేదని అన్నారు.తెలంగాణ తరహాలో రైతుభీమా దేశంలో ఏ



రాష్ట్రంలో లేదు అని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ప్యాక్స్ చైర్మన్ జోగినపల్లి సందీప్‌రావు,మాజీ ఎఎంసి చైర్మన్ జోగినపల్లి సందీప్‌రావు,మాజీ ఎఎంసిచైర్మన్ దామెదర్‌రావు,కౌన్సిలర్స్ తోట మల్లికార్జున్,ముస్కు నారాయణరెడ్డి,కూతురు రాజేష్ సర్పంచ్ చెరుకు జాన్,సీనియర్ నాయకులు,ముస్కు ఎల్లారెడ్డి,దావ సురేష్,ఆనందరావు, శ్రీరామ్ బిక్షపతి,నాయకులు కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,నాయకులు అంజయ్య గౌడ్ కూడా ఉన్నారు.

## బారాసా పార్టీలో 80 మంది చేరిక

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం పెద్ద నక్కలపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 80 మంది దళితులు గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బారాసా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వారికి బారాసా పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడానికి బారాస కార్యకర్తలు,నాయకులు అందరూ కృషి చేయాలని సూచించారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ విద్యానగర్ రిటైర్డ్ లెక్చరర్ కచ్చు భీమాలింగం భార్య భాగ్యలక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట కౌన్సిలర్ కోరే గంగమల్లు, తదితరులు ఉన్నారు.అనంతరం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన వోగులపు మల్లేష్ మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి,మోతె గ్రామానికి చెందిన అత్తెన మల్లేశం తండ్రి కొమురయ్య మరణించగా చిత్రం ప్రకాష్ 14 నెలల కూతురు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట ఆయా గ్రామాల నాయకులు,తదితరులు ఉన్నారు.

## నేడు మడలంలో చల్మెడ పర్యటన

చందుర్తి, ప్రభాతవార్త.

గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చందుర్తి మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు పర్యటిస్తున్నట్లు చందుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు చందుర్తి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, ఇంటింటిప్రచారం నిర్వహిస్తారన్నారు. ఉదయం 8.30గంటలకు ఎన్గల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం, 10 గంటలకు బండపల్లి గ్రామంలో, 11గంటలకు మర్రిగడ్డ గ్రామం, మధ్యాహ్నం 12గంటలకు మూడపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# జగిత్యాల వార్త



## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎన్నికల ఇంచార్జీ మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని వేముల వెంగరాజం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఫోటో కు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు భార్య రుక్మిణి,కొడుకులు మహేష్, గంగాధర్,కూతురు చందనలను పరామర్శించిన జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ,మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్.వారితో పాటు గాజుల నగేష్,గుండేటి రాజు, ముష్కరి బాలాజీ,హనుమల్ల రాజు,గంగిపెల్లి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో గురువారం ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు.మహిళలు బతుకమ్మలను ప్రధాన వీధుల గుండా తీసుకొని బతుకమ్మ పాటలు పాడుతూ,కోలాటాలు ఆడుతూ ఘనంగా ఊరి చెరువులో నిమజ్జనం చేశారు.అనంతరం సద్దులను పంచుకొని వచ్చే ఏడాది రా బతుకమ్మ అంటూ ఇంటికి తిరిగి వచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపేటలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఎండపల్లి,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో లయన్స్ రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి,వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అయినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్గటూర్ ఎస్సై కొక్కుల శ్వేత శిబిరాన్ని ప్రారంభించారు.లయన్స్ క్లబ్ సేవలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడం కోరారు.వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించగా వీరిలో 40 మందికి కంటి ఆపరేషన్ కొరకు నిర్ధారించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి అధ్యక్షులు లయన్స్ కె.సత్యనారాయణరావు,జిల్లా కోర్ టీం లయన్ కుంట మల్లారెడ్డి,క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ కె.రాంబాబు,క్లబ్ కార్యదర్శి లయన్ దుంపటి తిరుపతి,క్లబ్ కోశాధికారి లయన్ తుమ్మల రమాణారెడ్డి,లయన్ బి.మురళి,వెల్గటూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం తిరుపతి, గ్రామంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే బిఆర్ఎస్ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్

**-డబ్బులకు అమ్ముడుపోయి ఆర్మూర్ బిజెపి టికెట్ వేరే వ్యక్తికి కేటాయించిన అరవింద్**
**-ప్రజల చూపు అభివృద్ధి వైపు...అంటే బిఆర్ఎస్ పార్టీ వైపు**
**-ఆర్టీసి మాజీ చైర్మెన్ గోనె ప్రకాశ్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడేది బిఆర్ఎస్ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ మాత్రమేనని, ఆర్మూర్‌లో పోటీ చేస్తానని జీవన్‌రెడ్డికి సవాల్ విసిరి డబ్బులకు అమ్ముడుపోయి ఆరూ మ్రర్ బిజెపి టికెట్ వేరే వ్యక్తికి కేటాయించి కోరుట్లలో పోటీ చేస్తున్న నాయకుడు అరవింద్ అని ఆర్టీసి మాజీ చైర్మెన్ గోనె ప్రకాశ్‌రావు తెలిపారు. గురువారం పట్టణలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ధర్మపురి శ్రీనివాస్ పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ టికెట్లను గాంధీభవన్‌లో పంపిణీ చేయకుండా తన ఇంట్లో ఉండి అమ్ముకున్నాడాని కొడుకు అర్వింద్ బిజెపిలో ఇప్పుడు టికెట్లు అమ్ముకుంటున్నాడాని ఇలాంటి వారిని ప్రజలు నమ్మరని తెలిపారు. కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచాడాని ఇప్పుడు నియోజకవర్గ ప్రజలకు ఉచిత విద్య, వైద్యం మాత్రమే అవసరం ఉందన్నారు. వాటిని



అందించగల సమర్ధ నాయకుడు, ప్రజలకు అపద సమయంలో ముందుండే నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ అని తెలిపారు. గతంలో ఎందరో మెట్‌పల్లి ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎవరూ చేయని అభివృద్ధిని ఎమ్మెల్యేగా విద్యాసాగర్‌రావు చేసి చూపించారాని ఇక్కడి నుండి పోటీ చేయబోతున్న జువ్వాడి నర్సింగరావుకు పదవి వ్యామోహం తప్ప అభివృద్ధి చేసే ఆలోచనే లేదని అతని తండ్రి మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు తన నియోజకవర్గంలో బిసి వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే రాజీనామా చేయించాడాని అంతటి ఘనత జువ్వాడి రత్నాకర్‌రావుకే దక్కుతుందన్నారు. ధర్మపురి అరవింద్ నిజామాబాద్‌ను వదిలి ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డిపై పోటీ చేస్తానని గతంలో తెలిపి...అక్కడ ఓ బిజినెస్ మెన్ అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వడంతో కోరుట్లలో పోటీ చేస్తున్నాడాని... ఎంపిగా పార్లమెంట్ సెగ్మెంట్‌ను అభివృద్ధి చేయని వ్యక్తి ఎమ్మెల్యేగా ఏమ్ చేస్తాడాని ప్రశ్నించారు. ఎంత మంది కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్నా చేసిన అభివృద్ధిని గుర్తించిన ప్రజలు ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీకే అంటే డా.కల్వకుంట్ల సంజయ్‌కే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారాని తెలిపారు. అలాగే ప్రజలు చూపు అభివృద్ధి వైపు అంటే బిఆర్ఎస్ పార్టీ వైపే అని జోస్యం చెప్పారు.

## ఎమ్మెల్యే నామినేషన్ ఫీజు అందజేసిన రేగుంట బిఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్న ప్రముఖ వైద్యుడు, కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ నామినేషన్‌కు అయ్యే ఖర్చు రూ.21వేలను మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు మెట్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు అందజేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు డిస్కౌంట్ డాక్టర్‌గా వైద్య సేవలు అందిస్తూ యువత స్వయం కృషితో ఎదిగేందుకు తగిన శిక్షణను ఉచితంగా అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంజయ్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని అకాంక్షిస్తూ సంజయ్‌కు మద్దతుగా ముందుకు కొనసాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి,



జాగృతి జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేస్‌యాదవ్, సర్పంచ్ కుదేళ్ళ నర్సయ్య, ఉపసర్పంచ్ మాల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామగౌడ్, నిమ్మల భూమరెడ్డి, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు సరిత, జితేంధర్‌రెడ్డి, సాయిరాంచారి, విఎస్ఎస్ చైర్మెన్ రాజన్న, నరేష్, శ్రీనివాస్, రమేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలో యువకుల వీరంగం

**-భార్యభర్తలకు గాయాలు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో బతుకమ్మ కోలాటంలో బతుకమ్మ ఆడుతున్న గంగజాల అనే వివాహితపై అదే గ్రామానికి చెందిన తోకల శివ, అరవింద్, లక్ష్మణ్ అనే యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ బీరు బాటిల్ నుండి బీరు చల్లగా...కోపద్రికులైన మహిళలు అతడిని అడ్డుకున్నారు. దీంతో ఆ యువకులు బాధితురాలు గంగజాలపై దాడి చేయగా అడ్డువచ్చిన భర్త మహేష్‌పై కూడ దాడి చేశారు. ఇట్టి దాడిలో మహేష్‌కు తీవ్ర గాయాలవ్వగా చికిత్స నిమిత్తం మెట్‌పల్లికి తరలించారు. ఇట్టి ఘటనపై బాధితురాలు గంగజాల పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిని ఇప్పటి వరకు ఆరెస్ట్ చేయలేదని గురువారం గ్రామస్థులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో అడుగగా...ఇప్పటి వరకు మీ ఫిర్యాదు లేదని పోలీసులు చెప్పినట్లు బాధితురాలు విలేకరులతో తెలిపింది. కాగా పోలీసులు వెంటనే నిందితులను ఆరెస్ట్ చేయాలని లేని యెడల జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ఫిర్యాదు చేస్తామని విలేకరులతో తన గోడును వెళ్ళబోసుకుంది. కాగా ఈ విషయమై ఎస్సై ఉమాసాగర్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా బతుకమ్మ కోలాటంలో బాధిత మహిళాపై బీరు చల్లి అసభ్యంగా ప్రవర్తించి ఆమె భర్తపై దాడి చేసిన మాట వాస్తవమేనని దీనికి కారకులైన తోకల శివ, అరవింద్, పిసరి లక్ష్మణ్‌లపై బాధితుడు అనన ఆరెపల్లి రాజన ్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా డివిజన్‌లో బతుకమ్మ నిమజ్జన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో బతుకమ్మ నిమజ్జన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కాగా పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజనదేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ మహిళలలతో కలిసి బతుకమ్మను పేర్చి బతుకమ్మను ఆడారు. అలాగే మహిళలు, యువతులు, చిన్నారులు రంగు రంగుపూలను తీరొక్క రీతిలో పేర్చి అందంగా బతుకమ్మలను ముస్తాబు చేశారు. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో తయారై బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా పుర వీధుల గుండా రోడ్లపై బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటాలాడుతూ దండియా ఆడుతూ కోలహాలంగా సందడిగా నృత్యాలు చేస్తూ పట్టణంలోని వట్టివాగు వద్దకు, పెద్ద చెరువు వద్దకు, సమీప కాలువల వద్దకు వెళ్ళి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం అక్కడ కూర్చోని పిండి వంటకాలు తిని తిరుగు ప్రయాణం చేశారు. కాగా నిమజ ్జన ప్రదేశాలలో మున్సిపల్, గ్రామపంచాయితీల ఆధ్వర్యంలో పలు భద్రత ఏర్పాట్లు చేసి పోలీసులు, అధికారులు భద్రత చర్యలు చేపట్టారు.







# మెట్‌పల్లి వార్త



## భారీ చేరికలతో కాంగ్రెస్‌లో ఉత్సహం...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన జాగృతి నాయకులు పోలు రాము,పోలు రమేష్ తో పాటుగా వివిద పార్టీలకు చెందిన 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు, మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ జాగృతి నాయకులు పోలు రాము,పోలు రమేష్‌తో పాటుగా 100 మంది యువకులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమీటీ అద్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ అబద్దపు మాటాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ ఎస్ పార్టీకి ప్రజలు బుద్ది చెప్పాలన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి తనను మానకొండూర్ ఎమ్మెల్యేగా భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,ఆశిక్ పాషా,సమద్,ఎస్ ఎల్ గౌడ్,మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## సాతారంలో ముఖ్యమంత్రి అల్ప ఆహార పథకం ప్రారంభం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని సాతారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పహార పథకంను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనుగందుల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి పథకంద్వారా పేద పిల్లలకు పోషక విలువలు అందడంతో పాటు చదువులో చురుకుగా తయారవుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగరావు, అంకం దామోదర్‌రావు, రాజ్యలక్ష్మి, శ్రీహరి, నరహరి, మధు, సంతోస్, రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో అలివేలు మంగతో శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణము అంగరంగ వైభవంగా జరిపించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు, కట్నకానుకలు సమర్పించారు. నేటి నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

# ఎత్తిపోతలతో మెట్టప్రాంతానికి సాగు నీరు

**-తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన సీఎం కేసీఆర్**
**-70 ఏళ్ల పోడు సమస్యల పరిష్కారం చేసిన కేసీఆర్**
**-భవిష్యత్తు బంగారంగా మార్చేది కేవలం బీఆర్ఎస్ పార్టీ**
**-గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఎత్తిపోతల పథకం ద్వారానే మెట్టప్రాంతమైనా కోనరావుపేటకు సాగు నీరందించిన ఘనత కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసిం హారావు అన్నారు. గురువారం కోనరావుపేట మండలంలోని మామిడి పల్లి, బావుసా యిపేట,గోవిందరావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, కమ్మరిపేట తండా, జై సేవాలాల్ భూక్యరెడ్డి తండా, మరిమడ్ల,అజ్మీర తండా, కొండాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి, తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి మూ డో సారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా వస్తున్నానని, అన్ని సమస్యలు తెలిసిన వాడిగా ముందుకు వస్తున్నానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే మండలంలోని నాలుగు మూలవాగు పై వంతెనల నిర్మాణాల కోసం రూ.52 కోట్ల నిధుల మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట జడ్పీ చైర్ పర్సన్ అరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండనర్స య్య, సెస్ వైస్‌చైర్మన్ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్‌రావు,నాయకులు జీవన్‌గౌడ్, రమణారెడ్డి,మందాల శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం ముదిరాజ్ మండలాధ్యక్షుడిగా కీసరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఎనుకున్నారు. నాగారం గ్రామానికి చెందిన కీసరి శ్రీనివాస్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా కోలకానీ నాగరాజ్, బొండ్ల రమేష్, కోశాధికారిగా జెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా దుండిగాల కిషన్, సలహాదారులుగా మామిండ్ల దేవయ్య, రోడ్డవేని మల్లేశం, సహాయ కార్యదర్శిగా తల్లా సంజీవ్,సంయుక్త కార్యదర్శిగా అన్నబోయిన వెంకన్న,కార్యదర్శిగా మానుక రాజు,డైరెక్టర్‌లుగా చొక్కాల రమేష్,కర్ణాల భూమయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత కోసం నిరంతరం పాటుపడుతామని, త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ముదిరాజ్‌లకు ఆవకాశం కల్పించాలన్నారు. భవిష్యత్తులో ముదిరాజ్‌ల హక్కుల పోరాటం చేస్తామన్నారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు గొర్ల సందీప్ నానమ్మ గొర్ల మల్లమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెయ్యల కుమార్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట బిజెపి యువ మోర్చ మండల అధ్యక్షులు కెకర్ల మహేష్, మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి సౌమ్య, కార్యదర్శి పిట్టల రాజమల్లు, నాయకులు కసివొజ్జుల మల్లయ్య, అలువోజు మహేంద్ర చారి, ఎర్ల నరేష్ తదితరులున్నారు.

## ఆల్పహారం విద్యార్థులకు వరం..

**-జిల్లాలోనే మొదటి సారిగా**
**నిజామాబాద్‌లో కేసీఆర్ ఆల్పహారం ప్రారంభం**

కోనరావుపేట,ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాలల్లో కేసీఆర్ ఆల్పహారం విద్యార్థులకు వరం లాటిందనీ మండల విద్యాధికారి దూస రఘుపతి అన్నారు. గురువారం కోనరావుపేట మండల నిజామాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీఎం కేసీఆర్ ఆల్పహారం పథకంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం పూట పస్తులతో పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు చదువు ఒంటి పట్టడం లేదని, కాలి కపుడులతో విద్యార్థులు నేర్చుకోవడం లేదన్నారు. దీనిని గ్రహించిన సీఎం కేసీఆర్ బృహత్తర కార్యక్రమం ఆల్పహారం పథకం తీసుకరావడం సంతోషకరంగా ఉందన్నారు. జిల్లాలోనే మొదటి సారిగా నిజామాబాద్‌లో ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఆల్పహారంలో సైతం విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మామిడిపల్లి శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ మురళినాయక్,కాంప్లెక్స్ హెచ్ఎం రాజేశం,ఉన్నత పాఠశాల హెచ్ఎం షాబోద్దీన్,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సత్తు రవీందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కోనుగోలు కేంద్రం ప్రారంభం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ మార్క్‌ఫెడ్ ద్వారా పిఎసిఎస్ మల్లాపూర్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను డిసిఓ జగిత్యాల మదాసు సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యత నిబంధనలు పాటిస్తూ తమ మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొంది లబ్దిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు శ్రీనివాస్, రామకృష్ణరెడ్డి, పిఎసిఎస్ సెక్రటరి భూమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలు

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటి కార్డుల గురించి ప్రచారం చేయడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. గురువారం 34వార్డులో అరు గ్యారెంటిల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అరు గ్యారెంటి సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకునూరి బాలరాజ్,వైద్య శివ ప్రసాద్, యెల్ల లక్ష్మినారయణ,గోలి వెంకటరమణ,గోనే ఎల్లప్ప ,మ్యాన ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

## సూర్యవాహనం పై స్వామి వారి ఊరేగింపు

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః



శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.గురువారం ఉదయం అలయంలో 7గంటలకు హోమం,9గంటలకు సూర్య వాహనము, సాయంత్రం రంగనాయక తిరుప్పోలంపై స్వామి వారిని పురవీధుల గుండా ఊరేగించారు.రాత్రి 7గంటలకు హోమము నిర్వహించారు.రాత్రి 8గంటలకు చంద్ర వాహనంపై స్వామి వారిని పురవీధుల గుండా ఊరేగించారు.ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి, హరిపురం, మచ్చుపేట, ముత్తారం గ్రామాల నుంచి సుమారు 100 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, కాంగ్రెస్ నాయకులు బగ్గని మొగిలి, వెంకట్రాజం తదితరులున్నారు.

# రైతు బంధు... దళిత బంధులను నిలిపివేయాలంటూ చేసిన ఫిర్యాదులపై భగ్గుమన్న నిరసనలు

**- లాభం ఏవరికి..? నష్టం ఏవరికి..? రేవంత్ దిష్టిబోమ్మల దగ్ధం**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తినే నోటి కాడి బుక్క.. ఎదుటివారు ఏవరు గుంజుకున్న.. నోట్లోకి పోకుండా అడ్డుకున్న ఏవరికైనా ఒళ్లంత మండిపోతుంది. పెట్టని తల్లి బువ్వ పెట్టకనేపాయే.. పెట్టేటోళ్లను అడ్డుకోవడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక్కసారిగా నిరసనలు భగ్గుమన్నాయి. వివరాల్లోకి వెళ్తే గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు ఎవరి ప్రచారాలు వారు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల్లో ఎన్నికల జరుగనున్న దృష్ట్యా ఈ సారి రైతులకు ప్రభుత్వం అందించనున్న రైతుబంధు, దళితబంధు బకాయిలను నిలిపివేయాలంటూ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదులు చేసినట్లు ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో వార్తలు గుప్పుమనడంతో.. ఎన్నికల ప్రచారాలు పక్కనపెట్టి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరిపై పెద్ద రాద్దంతమే సృష్టించారు. నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబోమ్మను దగ్ధం చేసారు. ప్రతియేట తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడుల కోసం వానకాలం.. యాసంగికి రెండు మార్లు రైతుబంధు పథకాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తూ ఉంటుంది. ఈ ఏడాది అతివృష్టి, ఆనావృష్టి వర్షాల వల్ల వరి, సన్నరకం పంటలు చీడ పురుగులు సోకి అంతంత మాత్రంగానే రైతాంగానికి పంట చేతికి వస్తున్నది. దీన్ని అదునుగా తీసుకున్న దళారులు రైతులు తెస్తున్న పచ్చి వరి ధాన్యాన్ని అగ్గువ సగ్గువ దండుకుంటున్నారు. ప్రతియేటా ఆక్టోబర్ మూడోవవారం లేదా నవంబర్ మొదటి వారంలో రైతుబంధు డబ్బులు రైతులకు అందుతేనే యాసంగి వరినాట్లకు రైతాంగానికి అంతో..ఇంతో.. అసరాగా ఉంటుంది. రైతుబంధు.. దళితబంధును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి పార్టీ శ్రేణులకు రేవంత్ దిష్టిబోమ్మ దగ్దానికి పిలుపునిచ్చారు. దీనితో జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల పరిధిలో బిఆర్ఎస్ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబోమ్మను దగ్ధం చేసారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఎన్నికల కోసం ఆన్ గోయింగ్ పథకాన్ని ఆపాలంటూ ఏఐసిసి ఇంచార్జ్ మానిక్‌రావు ఠాక్రే ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు అధికారం మీద వ్యామోహం తప్ప రైతుల మీద, రైతు కూలీల మీద ద్యాస లేదన్నారు. రైతుల సంక్షేమాన్ని అడ్డుకోవడం పట్ల కాం గ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలలో ఏవరికి లాభం.. ఏవరికి నష్టం పునరలోచన చేయాలని కౌశిక్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తక్షణమే ఇచ్చిన ఫిర్యాదును వాపస్ తీసుకోవాలని లేనిపక్షంలో గ్రామాగ్రామాన రైతాంగం, దళితులు మీకు తగిన బుద్ది చెబుతారని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నేతలు తక్కల్లపల్లి సత్యనారాయణరావు, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ఇంద్రాసేనారెడ్డి, లక్ష్మణ్‌రావు, నాయినేని తిరుపతిరావు, మాజీ జెడ్పిటిసి నవీన్‌లతో పాటు వందలాది మంది నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిరిసిల్ల పరిధిలోని తంగళ్ళపల్లి మండలంలోని అన్ని అంగన్‌వాడీ టీచర్‌లకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక విద్య, కార్యక్రమాలపై జిల్లా సంక్షేమాధికారి పి.లక్ష్మి రాజం గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులందరికీ సరైన పరిమాణంలో, నాణ్యతతో కూడిన భోజనం స్పాట్ ఫీడింగ్ ఇచ్చేలా చూడాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు రోజూ వారి పదజాలం, ఉచ్చారణలో, ప్రీ స్కూల్ కరిక్యులంలోని సంభాషణ అంశాలు, ఆంగ్ల భాష, మంచి అలవాట్లు బోధించడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఆనంధి, సూపర్ వైజర్ సుష్మిత, జిల్లా పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ బాల కిషన్, జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ పరమేశ్వర్ తదితరులున్నారు.



# బిఆర్ఎస్ కొప్పుల ఈశ్వర్ సమక్షంలో
# కొత్తపేట మహిళలు చేరికలు



**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తపేట గ్రామానికి చెందిన 110 మంది మహిళలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. కెసిఆర్ పథకాలు, మంత్రి కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై మండల మహిళా ఆర్గనైజర్స్ బూరగడ్డ మౌనిక ,జాడి దుష్యంతారాణి, జాడీ రాదా ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడిపల్లి రామయ్య, జీరెడ్డి మహేంధర్‌రెడ్డి, రామడుగు రాజేశ్, కొడి గంగయ్య, ఎండి రియాజ్, కంది విష్ణు, పడిదం మొగిలి పడిదం నారాయణ, పడిదం వెంకటేష్, కాటు రవి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మక్కాన్‌సింగ్‌కు మద్ధతు ప్రకటించిన జనక్ ప్రసాద్

**- రామగుండంలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**
**- ధీమా వ్యక్తం చేసిన కార్మిక సంఘాల నాయకులు**
**- రాజ్‌ఠాకూర్‌కు కలిసి వస్తున్న అవకాశాలు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు ఒక్కతాటిపైకి వస్తున్నారు. ఇంత వరకు తాను కూడా రామగుండం కాంగ్రెస్ పారీ టికెట్ ఆశించిన ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. ఇప్పటి వరకు ఐఎన్‌టియుసి కోటాలో కాంగ్రెస్ పార్టీ తనకే టికెట్ ఇస్తుందని, టికెట్ ఆశించిన ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు బి.జనక్ ప్రసాద్ రామగుండం నియోజక వర్గం నుంచి మొదటి జాబితాలో రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు ప్రకటించిన తరువాత కొద్ది వ్యవధిలోనే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్ధతు ప్రకటించడం ఇక్కడి కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసి నాయకులలో ఒక ఐక్యత ఏర్పడింది. గురువారం నాడు మక్కాన్‌సింగ్, జనక్ ప్రసాద్ క్యాంప్ కార్యాలయంకు వెళ్లడంతో ఆయన మక్కాన్‌సింగ్‌ను సాదారంగా ఆహ్వానించారు. దీంతో ఇక్కడి కార్మిక సంఘాల నాయకులు కూడా హర్షం ప్రకటించారు. ఐఎన్‌టియుసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్ధతుగా రేపటి నుంచి జరిగే ఎన్నికల ప్రచారంలో కీలకమైన మార్పులు ఉండే అవకాశాలు ఉంటాయని పలువురు భావిస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, సిద్ధంశెట్టి రాజమౌళి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, వంగ లక్ష్మిపతి గౌడ్, జెట్టి శంకర్ రావు, వడ్డెపల్లి దాస్, రంశెట్టి నరేందర్, సదానందం, వికాస్ కుమార్ యాదవ్, దేవులపల్లి రాజేందర్, కలవేన శ్యాం, ఎట్టం కృష్ణ, అక్బర్ అలీ, పోచయ్య, కొత్త సత్యనారాయణ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, దేవీ భూమయ్య, పేరం శ్రీనివాస్, శ్రీనివాస్, నాగరాజు, కుమారస్వామి, అల్లావుద్దీన్ తదితరులున్నారు.

# వాహనాల తనిఖీల్లో రూ.10,17,000/- నగదు

**- 190.25 లీటర్ల లిక్కర్ సీజ్ - జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. గడిచిన 24 గంటల్లో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం. రూ.10,17,000/- నగదు, 190.25 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. 72 బ్యాటరీ స్టవ్స్ సుమారుగా అంచనా విలువ 1,44,000/- పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకోని వెళ్త న్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# ఆపద సమయంలో ఒకసారి రక్తదాత ఎల్లప్పుడు ప్రాణదాత

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** ఆపద సమయంలో ఒకసారి రక్తదానం చేయడంతో మరోకరి ప్రాణం నిలిపిన వారు అవుతరని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ వార్సో వాల సందర్భంగా పద్మనాయక పంక్షన్ హాల్‌లో మెగ రక్తదాన శిబిరం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విధి నిర్వహణలో కర్తవ్వమే లక్ష్యంగా ప్రాణ త్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికి మరువదని వారి జ్ఞాపకార్ధం ప్రతి సంవత్సరం పోలీస్ ప్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో బలమైన అమర పోలీసులు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. విధి నిర్వహణలో రక్షకులు, ప్రకృతి విలయతాండవం చేస్తే అభయమిచ్చి కాపాడే అప్తులు నిద్రించే సమాజానికి నిద్రపోని కాపలాగాపోలీలసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిభిరంలో 600 మంది పోలీసు అధికారు సిబ్బంది జిల్లాలోని యువకులు బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి ఉదయ్ రెడ్డి ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు .



## రాయపట్నం చెక్‌పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**ధర్మపురి,ప్రభాతవార్త :** ఎన్నికల్లో భాగంగా స్థానిక పోలీసులు రాయపట్నం చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ గురువారం చెక్‌పోస్టును సందర్శించారు. వాహనాల్లో అక్రమంగా డబ్బు రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక పోలీసులు ఆదేశించారు. అనంతరం ధర్మపురి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కేసుల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట స్థానిక సిఐ రమణ మూర్తి, ఎస్సైలు ఉన్నారు.



# ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** ఈ నెల 27వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు జరిగే ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ పోటీలలో 9వ తరగతి విద్యార్థిని జోగుల శ్రీహిత ప్రాతినిధ్యం వహిస్తుందని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. హైదరాబాద్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎన్‌సీసీ డైరెక్టరేట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ గ్రూప్ పోటీలలో (ఐజీసీ - ఆర్‌డీసీ) సాంస్కృతిక, కవాతు, ఫ్లాగ్ రియా, ప్రధానమంత్రి ర్యాలీ వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఆదిలాబాద్, గజ్వేల్‌లో నిర్వహించిన ఇంటర్ బెటాలియన్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఇంటర్ గ్రూప్ పోటలకు ఎంపికైనదని 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డానియల్ లాట్జిమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ గ్రూప్ పోటీలలో పాల్గొనబోతున్న జోగుల శ్రీహితను పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోద్‌రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఎన్‌వోడీ తిరుపతిరావు, ఎన్‌సీసీ అధికారి రాంసాయి, ఎక్స్ సర్వీస్‌మెన్ రమేష్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# భద్రత చెక్కులు అందజేత

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని కేశవపట్నం పోలీసు స్టేషన్‌లో పనిచేస్తూ గుండెపోటుతో మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ కే.పరంధాములు కుటుంబసభ్యులకు, గురువారం జిల్లా కేంద్రంలోని కమీషనరేట్‌లో పోలీసు కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ కే.పరంధాములు ఈ ఏడాది జూన్ 27న గుండెపోటుతో మృతిచెందినట్లు కమీషనర్ తెలిపారు. ప్రభుత్వం భద్రత పథకం కింద మంజూరు చేసిన రూ.8లక్షల, కార్పస్ ఫండ్ రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని చెక్ ద్వారా భార్య శ్యామల, ఇద్దరు పిల్లలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముని రామయ్య, సీనియర్ అసిస్టెంట్ నల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, సెక్షన్ క్లర్క్ రహెన సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి

- ఇంటింటా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం
- పట్టణంలోని 3వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో/ప్రభాతవార్త :** కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి,ఇంటింటా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని 3వ వార్డులో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ జెండాలు పట్టుకొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రచారానికి యువ ఓటర్లు,మహిళా ఓటర్ల నుండి సానుకూల స్పందన లభించింది.తమ ఓటు కాంగ్రెస్‌కే అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పలువురు హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాల సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్నారు.కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు నవవధువుకు తులం బంగారం కానుకగా ఇస్తామన్నారు.వయస్సుతో నిమిత్తం లేకుండా వివాహమైన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 2500 ఇస్తామన్నారు.ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సిలిండర్ 500కే అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ఆరోగ్య శ్రీ పథకాలతో పాటు ప్రజల సంక్షేమానికి అవసరమైన మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.వృద్ధులు, ఒంటరి మహిళలు,వితంతువులు ఆసరా పెన్షన్ కింద రూ.4000 ఇస్తామన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా 2014 తర్వాత పిఎఫ్ ఉన్న బిడి కార్మికులందరికీ రూ.4000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు.రాజు ఆరోగ్యశ్రీ భీమా కింద పది లక్షల వరకు ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు.రైతులకు వరిధాన్యం మద్దతు ధరకు అదనంగా ప్రతి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తామన్నారు.ఇల్లులేని నిరుపేదలందరికీ అర్హత ప్రాతిపదికన రాజకీయాలకతీతంగా ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు కేటాయిస్తామన్నారు.

# బాధిత కుటుంబానికి హెల్పింగ్‌నేచర్ గ్రూపు 61వేల ఆర్థిక సాయం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** అత్యంత చిన్న వయస్సులో అర్ధాంతంగా చనిపోయిన మిత్రుడు సంగెం బాలు కుటుంబానికి తోచినంతలో సాయం చేయాలని తలచి చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ హెల్పింగ్ నేచర్ గ్రూపుకు చెందిన 20మంది సభ్యులు 61వేల రూపాయలను కలెక్ట్ చేసి అట్టి ఆత్మీయ ఆర్థిక సాయాన్ని మృతుడి ఇద్దరు కూతుర్ల పేరు మీద పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి పత్రాలను గురువారం రోజున కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అంతే కాదు చనిపోయిన రోజు కూడా అంత్యక్రియలు, దహనసంస్కారాల ఖర్చుల నిమిత్తం 25వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పంకెర్ల రాజు, బి అనిల్, వర్ల సుధాకర్‌రెడ్డి, గద్ద శ్రీనివాస్, దుద్దెల రాజేందర్, సంతోష్, పెండ్యాల రాజేందర్, తమ్మిశెట్టి సురేష్, బావు అనిల్, మోర ప్రసాద్, కొత్తపల్లి సంపత్, మొగిలి ఓదెలు, రాధారపు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. హెల్పింగ్ నేచర్ గ్రూపు సభ్యులను గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించి హర్షం వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన సంగెం బాలు అనే యువకుడు గత నెల రోజుల కిందట తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే.





## అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీసు కళా బృందం ప్రదర్శన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా రామగుండం సిపి రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసు కళాబృందం సభ్యులు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని జెండా చౌరస్తాలో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడారు. అదేవిధంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తుందని, మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, భద్రత యాప్‌లు, సైబర్ క్రైమ్, డయల్ 1930, డయల్ 100 గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

# కరీంనగర్ వార్త

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకై
# రైతుల ఎదిరిచూపు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ఐకేపీ, సింగిల్‌విండో, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ప్రతి సీజన్‌లో దాదాపు 20 కేంద్రాల వరకు ఏర్పాటుచేసి వేలాది క్వింటాళ్ళ ధాన్య సేకరణ చేస్తారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ. అయితే ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినందున కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు జాప్యం జరుగుతుందేమో అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వరి ధాన్య కొనుగోల్లు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళినట్లు క్వింటాలు రూ: 2000 వరకు ధర చెల్లిస్తున్నట్లు ప్రభాతవార్త దృష్టికి వచ్చింది. ఇది ఇలానే కొనసాగితే ధర మరింత తగ్గే అవకాశం ఉన్నదని, ప్రైవేట్ వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులు పడవల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు ఇట్టి ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జాప్యం చేయకుండా వెంటనే నిర్ణయం తీసుకొని సకాలంలో ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతులకు కనీస ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## బిఆర్ఎస్ ఉచిత పథకాలు మోసపూరితమే

- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**శంకరపట్నం, ప్రభాత వార్త:** బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఉచిత పథకాలు అర్హులకు అందలేదని ప్రజలను మోసం చేసిన ప్రభుత్వ హామీలన్నీ మోసపూరితమైనవని, తెలంగాణ ప్రజల్ని మరోసారి మోసం చేసే హామీలు ఇచ్చారని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి విమర్శించారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఇక మోసపోరని, బిఆర్ఎస్ పాలనకు కర్రు కాల్చి వాత పెడతారని ఆయన అన్నారు. 2014 నుండి కేసీఆర్ సిఎంగా ఉండి చేయలేని పనులన్నీ ఇప్పుడు చేస్తామంటే ప్రజలు నమ్మరన్నారు. నిరుద్యోగ భృతి హామీ ఏమైపోయిందని ప్రశ్నించారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేయడానికి కేసీఆర్ సుముఖంగా లేదని స్పష్టమవుతుందన్నారు. నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పిన ప్రభుత్వం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, కాబట్టే ఉచిత పథకాలు నమ్ముకుని ఎన్నికలకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. రేషన్‌కార్డు ఉన్న వారికి ఉచితాలు ప్రకటించడం పక్కన పెట్టి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితి కనిపిస్తుందన్నారు. అనేక ఆశలతో, ఆకాంక్షలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు దోపిడికి గురువుతున్నారని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. బహుజన తెలంగాణ కోసం సకల వర్గాలు, సబ్బండ వర్గాలు ఏకమై రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. టిబి, బిజెపి రెండు ఒకటేనని, రహస్య అవగాహనతో మందుకొస్తున్నాయని, ఈ రెండు పార్టీలను వచ్చే శాసన సభ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి, జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్, వడ్ల రాజు, నాయకులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి తెలంగాణలోనే

### ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడ జరగలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాటకాలు చెల్లవని కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి, కాంగ్రెస్ పార్టీ వాగ్ధానాలను నమ్మవద్దని స్వయంగా కర్ణాటక రైతులు ఇక్కడకు వచ్చి కాంగ్రెస్ మాటలు నమ్మి మేమే మోసపోయామని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శిస్తున్నారని ఇది ఎంత సిగ్గుచేటో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. క్రీడాకారులకు మిని క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాట ఇస్తే మాట తప్పం, మడప తిప్పం చేసేది చెప్తాం చేసి చూపిస్తాం అన్నారు. సిఎం కేసీఆర్ జిల్లాకొక నూతన కలెక్టర్ భవనాలు నిర్మించారని, మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఏం అభివృద్ధి జరిగింది. తెలంగాణలో ఏం అభివృద్ధి జరిగిందనే దాని పై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అభివృద్ధి జరగలేదని అని మీరు నిరూపిస్తే నేను ముక్కు నేలకు రాస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, కేడిసిసిబి డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్, కమలాపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, మాజీ జడ్పిటిసి నవీన్ కుమార్, మాజీ ఎంపిపి లక్ష్మణ రావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీలో చేరిన కమలాపూర్ గౌడ కులస్థులు

కమలాపూర్ మండల కేంద్రంలోని గౌడ కులస్థులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో కమలాపూర్ గౌడ కులస్థులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గౌడన్నలకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గౌడ కులస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, తెలంగాణలో జరిగినటువంటి అభివృద్ధి పనులను చూసి కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడిగా రాచపల్లి రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ చైర్మన్ గా బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి రమేష్ని టిపిసిసి రాష్ట్ర ఎస్సి సెల్ విభాగం చైర్మన్ నాగరిగారి ప్రితం నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా ఎస్సి సెల్ జమ్మికుంట మండల అధ్యక్షుడిని జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కసుబోజుల వెంకన్నలు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య మాట్లాడుతూ నూతనంగా నియామకమైన ఎస్సి సెల్ చైర్మన్ రమేష్ మండలంలోని ప్రతి గ్రామం తిరిగి ఎస్సి సెల్ కాలనీలోని దళితులను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో



కాంగ్రెస్ పార్టీ దళితులకు చేసిన పనులు చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మడిపల్లి అశోక్, బండి శంకర్, కవ్వంపల్లి శ్రీనివాస్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేడిసిసి బ్యాంక్‌ను సందర్శించిన చైర్మన్ రవీందర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట కేడిసిసి బ్యాంక్‌ను గురువారం కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు సందర్శించి రైతులకు పాస్‌బుక్‌లను అందజేసారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని స్థానిక ఎంపిఆర్ గార్డెన్ లో వివాహ వేడుకలకు కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప కరెంటు స్తంభాన్ని తొలగించండి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని రజక వాడలో 1961లో ఏర్పాటు చేసిన కరెంటు ఇనుప స్థంభం తొలగించమని ముప్పు కొమురయ్య (రిటైర్డ్ కరెంటు డిపార్ట్‌మెంట్) ఏడి ఉన్నతాధికారులను కోరుతున్నారు. పలుమార్లు ఉన్నత అధికారులకు విన్నవించుకున్నప్పటికి ఇనుప స్థంభంను తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్తంభంనకు గల సపోర్టింగ్ వైర్ల వలన ఎర్తింగ్ రావడం జరుగుతుందని, గతంలో కరెంటు షాక్ తో గేదె మరణించడం జరిగిందని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోవడం కూడా జరిగిందన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు గమనించి ఇనుప కరెంటు స్తంభం తొలగించి సిమెంట్ కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఈవో

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఓదెల మల్లిఖార్జున నగర్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఎం అల్పాహారం కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి. మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ.... విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా గురువారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇడ్లీ, సాంబార్ వడ్డించమని వారన్నారు. మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సిఆర్పీ రజిత, చేరాలు పాల్గొన్నారు. అలాగే ఎంపిపిఎస్ పోత్కపల్లి, ఎంపిపిఎస్(జి) పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, కరుణాకర్ పాల్గొన్నారు.

## జోగాపూర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో చేపట్టిన వివిధ రకాల పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వివిధ పనులను, వివిధ సంస్థల నుంచి అందించిన ఫర్నిచర్స్‌లను తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్, బిల్స్ ఇతర వాటిని పరిశీలించి, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్‌ను అభినందించారు.

# హుజూరాబాద్ వార్త



## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

వీణవంక, ప్రభాత వార్త:



రైతు బంధు, దళిత బంధు పథకాలను నిలిపి వేయాలని రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఉత్తరం రాయడాన్ని నిరసిస్తూ గురువారం వీణవంక మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి లు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పెట్టుబడి సహాయం కింద ప్రతి సంవత్సరానికి రెండు విడతలుగా రైతు బంధును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, వీణవంక సర్పంచ్ నీల కుమార్, మాజీ ఆప్కో డైరెక్టర్ సత్యనారాయణ, మాజీ విండో చైర్మన్ మ్యాక సమ్మయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో టిడిపి నాయకుల ప్రత్యేక ప్రార్థనలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు ని అన్యాయంగా, అక్రమంగా, కుట్రపూరితంగా ఏపి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేసుల్లో ఇరికించి గత 45 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడికి న్యాయం జరగాలనే కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి అయిత హరీష్ ఆధ్వర్యంలో గురువారం బిజిగిరి షరీఫ్ దర్గాలో టిడిపి నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశ చరిత్రలో మచ్చలేని, అవినీతి రహిత పాలనను అందించిన మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడం దారుణం అని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా అనేక మందికి ఉద్యోగ కల్పన జరిగిందని అన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ కరీంనగర్ పార్లమెంట్ స్థాయి అధ్యక్షులు బసాలత్ ఖాన్, నాయకులు వర్ధినేని లింగారావు, ప్రతాప రాజు, రామగిరి అంకూష్, శివ, కోటేశ్వర్ రావు, పల్లె మల్లారెడ్డి, ఆడెపు రవీందర్, బిక్షపతి, జూపాక మల్లారెడ్డి, ఎంఎ అలీం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన హమాలీ కార్మికులు

**- అవినీతి శాసన సభ్యునికి తగిన గుణపాఠం చెప్పండి**
**- ఒక్క అవకాశం ఇవ్వండి...**
**రామగుండంను అభివృద్ధి చేసి చూపిస్తా**
**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రాంతంలోని హమాలీ కార్మికులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హమాలీ కార్మికులకు నాయకత్వం వహిస్తున్న సీనియర్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మీనగర్‌లోని వీరాంజనేయ హమాలీ సహకార సంఘం అధ్యక్షులు పాత పల్లి ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో హమాలీ, అసంఘటిత కార్మికులు దాదాపుగా వందల సంఖ్యలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అనంతరం రాజ్‌ఠాకూర్‌ను కార్మికులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 25 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా నిరంతరం పోరాటం చేస్తూ, ఈ ప్రాంతానికి మంచి చేయాలనే ఒక తపనతో నిరంతరం ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై పోరాటం చేసుకుంటూ నా దృష్టికి వచ్చినటువంటి సమస్య ఏదైనా వారు వీరు అని చూకుండా సహాయ పడుతూ ముందుకు పోతున్న నాయకుఉ దేవుడు ఆ శక్తిని ఇచ్చిండు అని అన్నారు. ఈ ఊరు బొందల గడ్డ ఓపెన్ కాస్ట్ కావడంతోటి మన దగ్గర కార్మికులు తగ్గిపోయారు కారణం ఎవరు అని ప్రశ్నించారు. నడిరోడ్డు మీద కెసిఆర్ ఈ ప్రాంతం బొందల గడ్డ కాకుండా దీన్ని కాపాడుతా అని చెప్పి మోసం చేశారని అన్నారు. వ్యాపరాలు తగ్గి పని భారం పెరుగుతుందని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కోసం నిరుద్యోగుల నుంచి 6లక్షల నుంచి 10 లక్షల వరకు తీసుకొని ఉద్యోగం లేక ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన 500 కోట్ల రూపాయలతో కాలేజీ తీసుకొచ్చామని గొప్ప చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఇసుక దోపిడీ, బూడిద దోపిడీ, ఉద్యోగాల దోపిడీ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, సొంత స్థలం ఉన్న వారికి 5లక్షల రూపాయలు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతీ మహిళకు 2500 రూపాయలు, 4వేల రూపాయల పెన్షన్ ఇస్తామని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి నాకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,చ మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతోపాటు తదితరులున్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని కోరటం రైతు ద్రోహ చర్య

**- మాజీ ఎమ్మెల్సీ, రామగుండం అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ రైతులకు రైతు బంధు ఆర్థిక సహాయం తక్షణమే నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరటం రైతు ద్రోహ చర్యని మాజీ ఎమ్మెల్సీ, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ రావు విమర్శించారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను వ్యవసాయం వైపు ప్రోత్సహించడానికి, ఆత్మహత్యలను నిలుపుదల చేయడానికి రైతు బంధు పేరిట చేస్తున్న ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోవడం శోచనీయమని అన్నారు. ప్రజల ఆర్థిక అభివృద్ధి, పేదరికం నిర్మూలన కోసం బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు రూపొందిం చిందని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ స్వభావం కరోనా కంటే ప్రమాదకరమని, మరో మారు నిరూపించబడిందని అన్నారు. రైతు బంధు ఆపాలని చూడటం ద్వారా కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకిగా చరిత్రలో నిలిచిపోతుందని, రైతులే వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు బంధుపై చేసన ఫిర్యాదును కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు బంధు పథకం పేరిట 11 పర్యాయాలు 72910 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతులకు అందించామని గుర్తు చేశారు. రైతు బంధు పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులు 70.54లక్షల మంది లబ్ది పొందారని



పేర్కొన్నారు. సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రజా ఉపయోగమైన 15 పథకాలను ప్రకటించారని, ఆచరణ యోగ్యమైన హామీలు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిటి.స్వామి, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ ముఖ్య అధికార ప్రతినిధి మాదాసి రామ్మూర్తి, టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, నాయకులు రాజిరెడ్డి, కొంగర రవీందర్, సుధాకర్, మల్లికార్జున్, బాలయ్య, దశరథం గౌడ్, దాసం సురేందర్ తదితరులున్నారు.

## జిడికె I, 3వ గనిలో ఘనంగా 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1, 3వ ఇంక్లయిన్‌లో సింగరేణి స్థాయి 54వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది. రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా జిఎం (పిఅండ్‌పి) కార్పొరేట్ జి.నాగేశ్వర్ రావు, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్షణ జెండాను ఆవిష్కరించారు. ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి నవంబర్ 03 వరకు నిర్వహించబడుతాయని, ఈ రక్షణ వారోత్సవాలను ప్రతీ సంవత్సరం మనం మరిచిపోకుండా గుర్తు చేసేందుకు ఒక సమీక్ష లాంటిదని, ప్రతీ ఒక్కరూ రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించి ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. చేసే పనిలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీసుంటుందని, రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభవృద్ధికి పాటు పడాలని తెలిపారు. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు గనిలోకి వెళ్లి, అక్కడ రక్షణకు సంబంధించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను చేపట్టారో పరిశీలించారు. రక్షణపై ఎంత అవగాహన ఉందో తెలుసుకునేందుకు కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ సాంబయ్య, ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఏరియా సేఫ్టీ అధికారి బండి సత్యనారాయణ, ఏజంట్ బానోతు సైదులు, కాలరీ మేనేజర్ రమేష్‌బాబు, శ్రీనివాస రావు, రక్షణ కమిటీ మెంబర్స్ కార్పొరేటర్ ప్రవీణ్ విక్రం, సాయినాథ్, శ్రీనివాస్‌లు, ప్రదీప్ కుమార్, జయంత్ కుమార్, తిరుపతి, ప్రవీణ్, రాజ్‌కుమార్, సురేందర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## జువెలరీ షాప్ ప్రారంభోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్థానిక లక్ష్మీనగర్‌లో గురువారం నూతన జామ్ జామ్ జ్యువలరీ షాప్ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా ముస్లిం మత పెద్ద గురువు, మాజీ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్రత్ కుస్రు పాషా బియబని, రామగుండంనియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రాజ్‌ఠాకూర్ ఆహ్వానం మేరకు ముస్లిం మత పెద్ద గురువు, మాజీ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్రత్ కుస్రు పాషా బియబని రాజ్‌ఠాకూర్ నివాసానికి వెళ్లారు.

## బి థర్మల్ ప్లాంట్ మూసివేయాలని కుట్ర జరుగుతుంది

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



బి థర్మల్ ప్లాంట్ మూసివేయాలని కుట్ర జరుగుతుందని, ఇటీవల ప్లాంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. బి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మంటలు చెలరేగి కాలిపోయిన ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బి థర్మల్ ప్లాంట్‌లో మంటలు చెలరేగి కాలిపోయిన విషయం గోప్యంగా ఉంచడం వెనుక అనుమానం ఉందని, సమగ్ర విచారణ జరపాలని అధికారులను డిమాండ్ చేశారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్లాంట్ విస్తరణ చేయించి, రామగుండంకు పూర్వ వైభవాన్ని తీసుకోస్తామని అన్నారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదబండ గ్రామ వార్డు సభ్యులు రేకుంట్ల రాజు నాన్నమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలియజేశారు. అలాగే మచ్చుపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి కుమార్ తండ్రి తాళ్లపల్లి రాజమల్లు మరణించగా, ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, కాంగ్రెస్ నాయకులు దుండె రాజేశం, గోవిందుల ఆనంద్ తదితరులున్నారు.

# రుద్రంగిలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు


రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగను గురువారం జడ్పి చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపిపి గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారంతో కలిసి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు హాజరై సంబరంగా జరుపుకున్నారు. దసరా పండుగ అనంతరం బతుకమ్మ పండుగను ఇక్కడ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మహిళలు తంగేడు, గునగ, పట్టుకుచ్చులు తీరొక్క పూలతో అందంగా పేర్చిన మధ్యలో గౌరమ్మను ఉంచిన బతుకమ్మలతో గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో ఉంచి బతుకమ్మ కోలాటాలు ఆడారు. గ్రామంలోని అన్ని బతుకమ్మలను మహిళలు ఇందిరా చౌక్ వద్ద ఉంచి ఆడిపాడగా అది చూపారులను ఆకట్టుకుంది. అనంతరం మహిళలు బతుకమ్మలతో సామూహికంగా తరలివెళ్లి గ్రామ శివారులోని బతుకమ్మ కుంటలో పోయిరా గౌరమ్మ.... పోయిరా అంటూ పాడుతూ నిమజ్జనం చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందమైన బతుకమ్మలతో ఆటపాటల మధ్య బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు సత్తిపిండిని ఒకరికి ఒకరు అందించుకుని బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో రంగు రంగులతో విద్యుత్ దీపాలు అలంకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ బతుకమ్మ పండుగను పెద్దపీట వేసి పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలు సంతోషంగా, సగౌరవంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారన్నారు. మహిళలకు, గ్రామస్తులకు, నాయకులు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ తర్రె ప్రభలత బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చందుర్తి సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, సర్పంచ్ తర్రె ప్రభలత, ఎంపిటిసిలు మంచె లావణ్య, చెప్యాల రవళిక, జమీలాభేగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, తర్రె మనోహార్, మంచె రాజేశం, కొమురె శంకర్, చెప్యాల సంజీవ్, కేసిరెడ్డి నర్సరెడ్డి, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, అంబటి గంగాధర్, ఆనందం, సతీష్, భూమక్క, నారాయణ, రవి, బాబా, సుందర్, ఉప్పులూటి గణేష్, లక్ష్మణ్, గంగారాజం, ప్రశాంత్, చంద్రయ్య, నర్సయ్య, రమేష్, నారాయణ, పూదరి శ్రీనివాస్, రాజేశం, గంగాధర్, గంగారెడ్డి, మోహన్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కటారి చంద్రశేఖర్‌రావు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు బుధవారం రోజున మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావుకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, లక్ష్మణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మండలానికి చెందిన 5000 మంది ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రటరీ శోభారాణి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్‌రెడ్డి, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్, ధర్మారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సుభాష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహారాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి, వెల్గటూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, పెగడపల్లి మండల యూత్ అధ్యక్షులు అనిల్, ధర్మారం మండల యూత్ అధ్యక్షుడు మహిపాల్, బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, గొల్లపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజేపి నేతల మాటలు నమ్మితే మోసపోతాం

**-మోతె రిజర్వాయర్ కు బదులు ఓటి కాలువల నిర్మాణం**
**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

రామడుగు ప్రభాతవార్త: మండలంలోని రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు 255 కోట్లతో మోతె ప్రాజెక్టు నిర్మాణానికి బదులు 6 ఓటి కాల్వల నిర్మాణం చెపట్టామని దీని మూలంగా 30 వేల ఎకరాల ఆయకట్టు భూమి సాగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం మోతె, గోలిరామయ్యపల్లి, కోరుటపల్లి, షానగర్, పందికుంటపల్లి, కుర్మపల్లి, కిష్టాపూర్ గ్రామలలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధిక నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చొప్పదండి నియోజకవర్గంలోనే ఇప్పించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు మోతె ప్రాజెక్టు నిర్మాణం చెపట్టాలని 1000 కోట్ల రూపాయల ప్రతిపాదనాలు సిద్ధం చేశాయని దీంతో 11 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండడంతోముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి మోతె రిజర్వాయర్‌ను రద్దు చేసి 255 కోట్ల రూపాయలతో కాలువల నిర్మాణం చెపట్టమన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయాలేదని ఎన్నికల సమయంలో వచ్చే అలాంటి టూరిస్ట్ నాయకులు అంటారని ఎద్దేవ చేశారు. తాను నియోజక వర్గానికి చెందిన వాడిగా ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అందుకే సమయస్ఫూర్తితో అభివృద్ధి చేయగలిగామని



మరోసారి అవకాశం ఇస్తే రాబోవు తరాలకు మార్గదర్శకంగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు అనుగుణంగా ఉందని తెల్లరేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కెసిఆర్ బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామనడం ప్రతి పేదింటి మహిళకు 400 రూపాయలకే గ్యాస్ సిలెండర్ సరఫరా చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కలిగేటికవిత లక్ష్మణ్, పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపటిసిలు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



## బియ్యం వితరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామానికి చెందిన గోళ్లె రామయ్య ఇటీవల మరణించగా పెద్దకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి దీవెన వారి కుటుంబ సభ్యులు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జాడి లస్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దుర్గం పద్మ, బిఆర్‌ఎస్‌వై చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యాక్షులు భక్త విజయ్‌కుమార్, బిఆర్‌ఎస్‌వై చొప్పదండి మండల ఉపాధ్యాక్షులు బండారి రవి, సీనియర్ నాయకులు భక్త తిరుపతి, భక్త కిష్టయ్య, బండారి శివశంకర్, గోళ్లె లచ్చయ్య, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగాల పరంధాములు బిఆర్ఎస్ పార్టీ వీడి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి, అయిలాపూర్, జోగిన్‌పల్లి, నవలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆడపడుచులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను ముద్దుగా అలంకరింస్తారు గ్రామాల్లో ఊరేగించి వీధుల్లో బతుకమ్మ ఆటపాటలతో వెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు వైనాలు ఇచ్చిపుచుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వీడీసీ చైర్మన్లు, వార్డు సభ్యులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో జోరు అందుకున్న చేరికలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంది మొండి, సయ్యద్ అమీన్ భాయ్, కలవేని లక్ష్మణ్, ఈదునూరి లచ్చయ్య, అక్కపెల్లి మహేందర్, శ్రీనివాస్, వెలిచాల శ్రీనివాస్, కటికనపల్లి నరేష్, తాళ్ల ప్రశాంత్, దొంద సాగర్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈమేరకు గురువారం వారికి పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్పిటిసి మినివల స్వరూప రాణి ప్రకాష్ రావు, చిలుక సతీష్, ఊట్ల వర ప్రసాద్, మహేందర్, మల్లయ్య, కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దర్శినల రాజు, శ్రవణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, సంపత్ రావు, తదితరులున్నారు.

# ఒక్క అవకాశం కల్పించండి...

## ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తా

- కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణలో అభివృద్ధి
- వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికి 6 గ్యారెంటీలు అందించే బాధ్యత నాదని వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. వేములవాడ రూరల్ గ్రామం హనుమాజీ పేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నక్క వాగు బ్రిడ్జి నిర్మాణంపై అధికార పార్టీ నాయకులు మోచేతికి బెల్లం పెట్టి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయిస్తానని ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరుస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆశీర్వదించండి అందుబాటులో ఉండి సేవ చేస్తానని భరోసా కల్పించారు. ఒక్క అవకాశం కల్పించండి నియోజక వర్గంలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ధీమా వ్యక్తంచేశారు.

**కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు...**

కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద సంఖ్యలో చేరికలు జరిగాయి. వివిధ పార్టీల నుంచి యువకులు పెద్ద సంఖ్యలో చేరారు. అధికార పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగలినట్టు అయ్యింది. పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు



తిరుగుతూ సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీల మేనిఫెస్టోను ఆది శ్రీనివాస్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులా భరణం శ్రీనివాస్, బొల్లారం, హనుమాజీపేట ఎంపిటిసి శ్యామల గోవర్ధన్ రెడ్డి, ఓబిసి అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం, సెల్ అధ్యక్షుడు రొండి రాజు, తిరుపతి రెడ్డి, రమేష్, శంకర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చిలుక ప్రభాకర్, మల్లేశం, రమణారెడ్డి, అజ్జు భాయ్, విక్కుతి ఎల్లా గౌడ్, తీగల భూమయ్య గౌడ్, విక్కుర్తి రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కొమ్ము మహేందర్, శ్రీకాంత్‌లతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తంగళ్ళపల్లిలో ఫ్లాగ్ మార్చ్

- ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు
- డీఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో డీఎస్పీ ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి పద్మ నగర్, బద్దెనపల్లి, జిల్లెల్ల గ్రామాలలో సుమారు 50 మందికి పైగా పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు కవాతు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ కవాతు చేపట్టినట్లు వెల్లడించారు. మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా పకడ్బందీగా పటిష్టంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటికే నేర చరిత్ర కలిగిన వారిని తహశీల్దార్ వద్ద బైండోవర్ చేశామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే



వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సదన్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, రాష్ట్ర, కేంద్ర, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- అనుపురం నుంచి కాంగ్రెస్‌లో చేరిన 50 మంది యువకులు

వేములవాడ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. అనుపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆది ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అందుబాటులో ఉండే వ్యక్తిని లోకల్ బిడ్డను ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిని కాబట్టి చేతి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు పెళ్లి కనుకయ్య, నాయకులు ఎర్రం రాజు, ఎంపిటిసి బాస రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, కత్తి కనకయ్య, పరుశ రాం తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రచారం...

- ఆరు గ్యారెంటీలపై ప్రజలకు భరోసా

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతీ ఇంటింటికి వెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజలకు భరోసా కల్పిస్తూ, బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు రాష్ట్రాన్ని, దేశాన్ని దోచుకుంటున్న విధానాలను తెలియజేడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకున్న తీరును ఎండగట్టడం జరిగిందని అన్నారు. పేద వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి అండగా ఉంటూ కెకె మహేందర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## బిఎస్‌పి పార్టీని ప్రజలు ఆదరించాలి

- బిఎస్‌పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిట్ల భూమేష్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఎస్‌పి పార్టీ కార్యాలయాన్ని బిఎస్‌పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిట్ల భూమేష్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల పార్టీని ప్రజలు ఆదరించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు ఎనగందుల వెంకన్న, అంకని భాను, ప్రేమ్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య రక్తదానం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన అంతయ్యను ఎస్పీ అఖిల్ మహాజన్, రూరల్ సిఐ సదన్, తంగళ్లపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

## జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన వేములవాడ టౌన్ సిఐ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో (ఫ్లాగ్ డే) కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం లోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో సుమారు 100 మందితో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో వేములవాడ టౌన్ సిఐ పి.కరుణాకర్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## బీఎస్పీ పార్టీ కార్యాలయం ప్రారంభం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

గురువారం ముస్తాబాద్‌లో బీఎస్పీ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ అభ్యర్థి పిట్టల భూమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగడానికే పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభం చేయడం జరిగిందని, బిసి బిడ్డను ముదిరాజ్ కులస్తుడైన తనకు పార్టీ నుంచి టికెట్ రావడంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, బడుగు, బలహీన వర్గాలు ఇకనైనా ఏకతాటిపైకి వచ్చి ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిట్టల భూమేష్ కోరాడు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎస్పీకి అవకాశం కల్పిస్తే తెలంగాణ రూపురేఖలే మారుతాయి

## సిరిసిల్ల బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్ ముదిరాజ్

## గంభీరావుపేటలో పార్టీ కార్యాలయం ప్రారంభం



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

స్వాతంత్ర్యం వచ్చిన మొదలు నేటి వరకు రాష్ట్రంలో ఏనాడు బీసీలకు అవకాశాలు కల్పించలేదని ఒక్కసారి బీఎస్పీకి అవకాశం కల్పిస్తే తెలంగాణ రూపురేఖలే మారుతాయని సిరిసిల్ల నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్ ముదిరాజ్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో మండల బీఎస్పీ అధ్యక్షులు కర్రోల్ల రాజు అధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ బీసీలను కడుపులోపెట్టుకుని బీసీలకు 60 అసెంబ్లీ సీట్లు కేటాయించారన్నారు. ఇప్పటీ వరకు సిరిసిల్ల నియోజకవర్గం నుండి ఏ ఒక్క బీసీ నాయకుడు అసెంబ్లీలో అడుగుపెట్టలేదన్నారు. బీసీ బిడ్డనైన బీఎస్పీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని భారి మెజార్టీతో గెలిపించి తనను ఆశీర్వదించాలని కోరారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పలు గ్రామాలలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాభూములను కెటిఆర్ కంపెనీల పేరిట భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దాదాపు 5వేల ఎకరాల భూకబ్జాకు పాల్పడ్డారన్నారు. ఆ కంపెనీ, ఈ కంపెనీలు వస్తాయని భూములు సేకరించడం తప్ప కంపెనీల పేరిట నియోజకవర్గంలోని ప్రజలకు ఏలాంటి లబ్ది చేకూరలేదన్నారు. భూములన్ని కల్వకుంట్ల కంపెనీలయ్యాయని ఎద్దేవ చేశారు. ప్రజలంతా ఒక్కసారి ఆలోచించి ఏనుగు గుర్తుకు ఓటేసీ బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అంకాని భాను, చక్కపల్లి శ్రీనివాస్, ఇరిగి పర్శరాములు, కరికే సతీష్, తిరుపతి, రాజబాబులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



టిపిసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిఆర్ఎస్ నాయకులు పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నాయకులు రైతు బంధు ఆపాలని ప్రయత్నాలు చేస్తు రైతులను మోసం చేయాలని చూస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎలక్షన్ కోడ్ పేరుతో ఆపాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టికి బుద్ది చెప్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, గాజుల గంగాధర్, మంత్రి వేణుగోపాల్, కోరుకంటి రాజేశ్వర్ రావు, రాజు అంజనేయులు, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఉప్పులంచ లక్ష్మణ్, రాచకొండ ఆనంద్, గంధ్ర ప్రవీణ్ రావు, అందె వెంకటేశం, నెరువట్ల బాబుస్వామి, వెల్మ సత్యనారయణ రెడ్డి, సంజీవరెడ్డి, పెద్ది రమేష్, తోడేటి లోకేష్ యాదవ్, బోగ లక్ష్మీనారయణ, తడగొండ సాగర్, నాగుల రాజశేఖర్ గౌడ్, తోట మహేంధర్, దేవయ్య, సత్యనారయణ రావు, పద్మ, గంగమ్మ తదితరులు ఉన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఎండపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న రైతుబంధు పథకాన్ని ఆపేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని బిఆర్ఎస్‌పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ తీవ్రంగా ఖండించారు.అనంతరం ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర చీఫ్,అనుముల రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ పథకాలన్నీ తెలంగాణ రాష్ట్రంలో గత కొద్ది సంవత్సరాల నుండి అమలవుతున్నాయని ఆయన గుర్తుచేశారు.రైతుబంధు పథకాన్ని ఆపివేయాలని ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని బట్టే రైతుల పట్ల కాంగ్రెస్‌పార్టీకి ఉన్న చిత్తశుద్దిని అర్థం చేసుకోవచ్చని ఆయన తెలిపారు.కాంగ్రెస్‌పార్టీ పిర్యాదును తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరు అర్థం చేసుకోవాలని ఎండపల్లి మండల బిఆర్ఎస్‌పార్టీ కోరింది.కాంగ్రెస్‌పార్టీ వారు,ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను,అభివృద్ది కార్యక్రమాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతారని జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల బిఆర్ఎస్‌పార్టీ నేతలు,మహిళా నేతలు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దిని చూసి బిఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



అభివృద్దిని చూసి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని బిఆర్ఎస్ నాయకులు దోమలకుంట గ్రామంలో ఇటింటా ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి వేణుగోపాల్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, రాజు అంజనేయులు, వెల్మ సత్యానారయణ రెడ్డి, గంధ్ర ప్రవీణ్ రావు, కడారి తిరుపతి, తడగొండ సాగర్, తోడెటి లోకేష్ యాదవ్, కాశెట్టి విరేశం, చిట్టిమల్ల రాజేష్, సంతోష్ తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట బిజెపి బహిరంగసభను జయప్రదం చేయండి

## చల్లా శ్రీలతారెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ బిజెపి నాయకురాలు



*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

సూర్యాపేటలో నేడు నిర్వహించే బిజెపి బహిరంగసభను జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ బిజెపి నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు. గురువారం నేరేడుచర్లలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సూర్యాపేటలో నిర్వహించే సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాపాల్గొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అభివృద్ధి పేరిట విధ ్వంసం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెపుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా 100 బస్సుల్లో ఛలో సూర్యా పేట బిజెపి సభకు ప్రజలను తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేసి రాబోయే ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బిజెపి జెండా ఎగరవే యడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు వెంకటరాంరెడ్డి, రమణారెడ్డి, నేరేడుచర్ల మండల బిజెపి అధ్యక్షులు విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ప్రదాన కార్యదర్శి నాగిరెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేశా ఆశీర్వదించండి



*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల అభివృద్ధికి గతంలో ఏ ప్రజా ప్రతినిధి, నాయకుడు చేయని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాననిచేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంజలిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 9 కుటుంబాల వారు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారులు సరిగా అనేక గ్రామాలకు బిటి రోడ్లు వేసిన ఘనత తమదేనన్నారు. మండలకేంద్రాల్లో, గ్రామాల్లో పాఠశాలలకు ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యవసాయ గోదాంలకు, రైతు వేదికలు, వైకుంఠదామాలు నిర్మించామని తెలిపారు. గ్రామాల్లో కల్పించే అభివృద్ధిని చూసి ఆలోచనతో గ్రామీణ ప్రజలు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మొగిలి వీరయ్య, అంకాల సీతయ్య, అంకాల వెంకన్న, హుస్సేన్,పుల్లమ్మ, చంద్రారావు, నర్సింహారెడ్డి, మల్లయ్య తదితరులున్నారు.

# ఘనంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

*మేళ్ళచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, అభిషేకములు, అన్నప్రసాద వితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అసత్యప్రచారాలు నమ్మకండి గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

## మంథని బిజెపి టికెట్ సునీల్‌రెడ్డికే వస్తుంది

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం టికెట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డికే దక్కుతుందని దీనిలో ఏలాంటి అనుమానాలు లేవని జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని సునీల్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని మంథని నియోజకవర్గం బిజెపి నాయులు తెలిపారు. గురువారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆఉ మా ట్లాడారు. మూడు సంవత్సరాల క్రితం బిజెపి పార్టీ అధ్యక్షుడితో పాటు పార్టీ పెద్దలు కోరటంతో సునీల్‌రెడ్డి 30వేల మందితో బిజెపిలో చేరాడని పార్టీలో చేరిన నాటినుండి గ్రామస్థాయి నుండి బూత్‌స్థాయి నుండి పార్టీ అభివృద్దికి కష్టపడుతూ నియోజకవర్గంలోని 9మండలాల్లో పాదయాత్రలు నిర్వహించి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడ్డాడని వారు పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు కార్యకర్తలకు మనస్తాపం కలిగించే విధంగా వ్యవహారిస్తున్నారని కుటిల రాజకీయాలకు బిజెపి కార్యకర్తలు లొంగిపోరని మంథనిలో బిజెపి అభ్యర్థి సునీల్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేస్తారని వారు అన్నారు. కొంతమంది పార్టీలో చేరకుండానే తనకు బిజెపి టికెట్ వస్తుందని ప్రచారం చేసుకుంటున్నాడని మంథనిలో బిజెపి పార్టీ గెలుస్తుందని తెలుసుకున్న సదరు నాయకుడు తనకు టికెట్ వసు_ందని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడని వారు పేర్కొన్నారు. మంథనిలో బిజెపి పార్టీ క్షేత్రస్థాయిలో బలపడిపోవటంతో తట్టుకోలేని బిఆర్ఎస్, కా ంగ్రెస్ నాయకులు చేస్తున్న వదంతులను నమ్మవద్దన్నారు. బిజెపి కార్యకర్తలు మనోధైర్యంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, అన్ని మండలాల అధ్యక్షులు జంగాపల్లి అజేయ్, మురుమూర్ శ్రీనివాస్, వీరబోయిన రాజేందర్, పెయ్యల కుమార్,ముడుతనపల్లి ప్రభాకర్, పిలుమర్తి సంపత్, బొమ్మన భాస్కర్‌రెడ్డి, కొయల్‌కార్ నిరంజన్,శ్రీమన్నారాయణ,బోసెల్లి మౌనక, భోగోజు శ్రీ/నివాస్, కోరబోయిన మల్లికార్జున్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం విక్రయాల్లో నియమనిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## ఎక్సైజ్ సిఐ గురువయ్య

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మద్యం విక్రయాల్లో ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని మంథని ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. ఎక్సైజ్ సర్కిల్‌పరిధిలోని నాలుగు మండలాల్లో అక్రమంగా గుడుంబా తయారీ విక్రయాలు సాగించే వారిపైన అదేవిధంగా మద్యం విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బెల్టుషాపులు, గుడుంబా విక్రయాలు సాగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మంథని డివిజన్‌లోని మద్యం దుకాణాలతో తో పాటు బార్ అండ్ రెస్టారెంట్‌పైన ఎన్నికల నిబందనలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతాయన్నారు. ఉదయం 10గంటల నుండి రాత్రి 10గంటల వరకు మద్యం షాపులు నడిపించాలన్నారు. రిజిస్టర్ వివరాలుల ఎప్పటికప్పుడు రాయాలన్నారు. గుండుంబా స్థావరాలపైన బెల్టుషాపులపైన విస్తృత దాడులుచేయుటం జరుగుతుందన్నారు. ఎక్కడైన గుడుంబా తయారు వి క్రయాల గురించి ఉంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. మద్యం షాపుల వారికి రాజకీయ పార్టీల వారు చిట్టీల రూపంలో మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్నారనే సమాచారం తమ వద్ద ఉందని వీటన్నింటిపైన తాము నిరంతరం నిఘా పెట్టామని తెలిపారు. జూన్ 2023 నుండి 138 కేసులు నమోదు చేశామన్నారు. 70బైండోవర్లు72మందిపైన కేసులు



# సర్పంచ్ అధికారులు కుమ్మకై తనకు అన్యాయం చేశారు

## ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని నిర్వాసితుడి ఆవేదన

మంథని - ప్రభాతవార్త

మంథని మండలం అక్కెపల్లి గ్రామానికి చెందిన తనకు సింగరేణి అదికారులు అర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా సర్పంచ్ అధికారులు కుమ్మకై అన్యాయం చేస్తున్నారని తనకు న్యాయం చేయాలని సింగరేణి భూనిర్వాసితుడు ఎండి రియాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2010 నుండి తాను అక్కెపల్లిలో ఇంటిని నిర్మించుకుని జీవిస్తున్నానని సింగరేణి ఓసిపి కిందకు తమ గ్రామం పోవటంతో తనకు స్ట్రక్చర్ నిర్మాణం కింద రూ.11,72లక్షలు సింగరేణి యాజమాన్యం చెల్లించిందన్నారు. తరువాత ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద తనకు రావల్సిన మొత్తంతో పాటు ఇంటి స్థలాన్ని సర్పంచ్ అధికారులు కుమ్మకై నస్పూరి రాజమ్మ పేరుతో చెల్లించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సింగరేణి అదికారులు అన్యాయం చేశారని తనకు వెంటనే న్యాపరంగా రావల్సిన అర్అండ్ఆర్ ప్యాకేజీని అందించాలని ఆయన కోరారు. లేని పక్షంలో న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని న్యాయం కోసం ఏ పోరాటానికైన సిద్దమని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను చూపించారు.



# రైతులకు పెట్టుబడి సాయం అందకుండా కాంగ్రెస్ కుట్రలు

## బిఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ రైతులకు పెట్టుబడి సాయం అందకుండా కుట్రలు చేస్తుందని రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసు_న్న కుట్రలను ప్రతి ఒక్కరు ఖండించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన తరువాత కొత్త పథకాలు అమలు చేయరాదని పాతపథకాలను కొనసాగించవచ్చునని తెలిసినా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయటం సిగ్గుచేటన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని చేయటం కా ంగ్రెస్ పార్టీకి రైతులపైన ఉన్న ప్రేమ తెలుసు_ందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించకుంటే వారు యాసంగి పంటలను ఏవిధంగాపండిస్తారన్నారు.రైతులకు ఉపయోగ పడే పథకాలను అడ్డుకోవటం సరికాదన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్‌యాదవ్, సర ్పంచ్ కొండ వెంకటేశ్, ఎండి ఇంతియాజ్, గడప కృష్ణమూర్తి, అనిల్‌గౌడ్, రాజసాగర్, ఇనగంటి రామారావు, నీలం శ్రీనివాస్, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# బిఆర్ఎస్ లీగల్‌సెల్ అడ్వయిజరీగా మహేందర్

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ లీగల్‌సెల్ అడ్వయిజరీగా జూలపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల మహేందర్‌ను నియమించారు. ఈమేరకు బిఆర్ఎస్ ఇంఛార్జీ ఎమ్మెల్యే అభ్యర్తి పుట్ట మధూకర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల లీగల్‌సెల్ అడ్వయిజరీగా నియమితులైనందుకు మండల పార్టీ అద్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, వైస్‌ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు అభినందించారు.

# బిఆర్ఎస్ కొప్పుల ఈశ్వర్ సమక్షంలో కొత్తపేట మహిళలు చేరికలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తపేట గ్రామానికి చెందిన 110 మంది మహిళలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.కెసిఆర్ పథకాలు,మంత్రి కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై మండల మహిళా ఆర్గనైజర్స్ బూరగడ్డ మౌనిక ,జాడి దుష్యంతారాణి,జాడీ రాదా ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్,సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మామిడిపల్లి రామయ్య,జీరెడ్డి మహేంథర్‌రెడ్డి,రామడుగు రాజేశ్,కొడి గంగయ్య,ఎండి రియాజ్,కంది విష్ణు,పడిదం మొగిలి పడిదం నారాయణ,పడిదం వెంకటేష్,కాటు రవి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని ఈనెల 27 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలో గల విరుపాక్షి గార్డెన్‌లో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క రక్తదానం కార్యక్రమంలో అందరూ పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్పీ కోరారు.

# ఎన్నికల వ్యయాన్ని సునిశితంగా పరిశీలించాలి

## - తేదీ వారీగా ఎన్నికల వ్యయాన్ని రికార్డు చేయాలి
## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.బి.గోపి



**కరీంనగర్, ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణలో సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులది కీలక పాత్ర అని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.బీ.గోపి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రానున్న శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయాన్ని సునిశితంగా పరిశీలించి వాటిని ఎన్నికల సంఘానికి ఖచ్చితంగా సమర్పించే విధంగా చూడాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమించే వ్యయ



పరిశీలకులు జిల్లాకు రామ ముందే వారికి అవసరమైన వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు సమగ్రంగా తయరు చేసి నివేదిక రూపంలో పొందరుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల వ్యయానికి సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన నియమ నిబంధనలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కుమార్, జిల్లా సహాకార అధికారి రామానుజాచార్యులు, జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీటీవో నాగరాజు, సీపీవో కొమురయ్య, సహకరా డిప్యూటీ రిజిష్ట్రర్ సీహెచ్ మనోజ్‌కుమార్, డీఆర్డీఏ అదనపు పీడీ వెంకటేశ్వర్లు, లోకల్ ఫండ్ ఆడిట్ అధికారులు, సహాకార శాఖ ఆడిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం జోగాపూర్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో చేపట్టిన వివిధ రకాల పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వివిధ పనులను, వివిధ సంస్థల నుంచి అందించిన ఫర్నిచర్స్‌లను తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్, బిల్స్ ఇతర వాటిని పరిశీలించి, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్‌ను అభినందించారు.

# సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో ఎన్నికల విధులను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
## - సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పని తీరును పరిశీలించి, పలు సూచనలు చేసిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని, వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు. సమీకృత ఫిర్యాదు కేంద్రానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజిల్ యాప్, జాతీయ గ్రీవెన్స్ సెల్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను పశు సంవర్ధక శాఖ అధికారి ద్వారా వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి, వాటి పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత ఫిర్యాదు కేంద్రంలో ప్రతి



నియోజక వర్గం వారీగా పని చేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వే లెన్స్ బృందా, వీడియో సర్వే లెన్స్ బృందాల వివరాలను నోటీసు బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ బృందం మూడు షిఫ్ట్‌లలో 24గంటల పాటు పని చేస్తుందని, దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, జిల్లా ఉపాధి అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఖరీఫ్ 2023-24 ధాన్యం కొనుగోళ్లపై అన్ని విభాగాల అధికారులు, రవాణా కాంట్రాక్టర్‌లు, రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని, నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ (సివిల్ సప్లైస్) నుంచి కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని, అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా సహకార అధికారి, జిల్లా సహకార మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి దళిత బంధు పథకం

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్, అగ్గిమల్ల, గుంజపడుగు గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా వాడవాడలు తిరుగుతూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున మహిళలు మంగళహారతులు, బతుకమ్మ కోలాటాలతో, ఆట పాటలతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను నమ్మి మోసపోవద్దని, గతంలో కాంగ్రెస్ పాలనలో నీళ్ల కోసం, కరెంటు కోసం ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డారో, రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం నిజం కాదా అని ప్రజలకు వివరించారు. దళితవర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు. 40 వేల మంది దళితులు వారి జీవితాల్లో వెలుగులు నింపుకున్నారని చెప్పారు. రకరకాల వ్యాపారాలు ప్రారంభించి పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. రాబోయే తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని దళితులందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. దళితబంధు ప్రతి ఒక్కరికీ అందుతుందని, ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని అన్నారు. ఇళ్లులేనివారి కోసం గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. రైతులకు 24 గంటల కరెంటు, నీళ్లు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. పెన్షన్లు, రోడ్లు వేశామని కాంగ్రెస్ నేతలు కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారు. తప్పా ప్రజాసంక్షేమాన్ని కాదన్నారు. 50 ఏండ్లు



అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్మరని, వాస్తవాలు చెప్తే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లోనూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. మండల జెడ్పిటిసి గొస్కుల జలేంధర్, ఎంపిపి నక్క శంకర్, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ప్యాక్స్ చైర్మన్లు డా.రాజ సుమన్‌రావు, వెంకట మాధవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, ప్రధాన కార్యదర్శిలు మారంపెల్లి బాబు, చౌటుపల్లి తిరుపతి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు, మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్, యూత్ కన్వీనర్ రామ్‌చందర్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఫాజుల్ నగర్ చెక్ పోస్టు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**వేములవాడ, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమలులో భాగంగా వేములవాడ పరిధిలోని ఫాజుల్ నగర్ చెక్ పోస్టును గురువారం ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. స్వయంగా వాహన తనిఖీలు చేసి, రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుంచి జిల్లాలో 40,54,585 రూపాయలు స్వాధీనం చేసుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులను తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, చెక్ పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

